# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 26, సెప్టెంబర్ 2024 | 16 పేజీలు


## గల్ఫ్ కార్మికుల కోసం ప్రవాసీ ప్రజావాణి

**27న ప్రవాసీలకు ప్రత్యేక కౌంటర్ ప్రారంభోత్సవం**



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : హైదరాబాద్ బేగంపేట్‌లోని మహాత్మా జ్యోతిభాపూలే ప్రజాభవన్‌లో 27న శుక్రవారం ఉదయం 10 గంటలకు గల్ఫ్ కార్మికులు, ఎన్నారైల కోసం ప్రవాసీ ప్రజావాణి ప్రత్యేక కౌంటర్‌ను బీసీ సంక్షేమ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభిస్తారని టీపీసీసీ ఎన్నారై సెల్ చైర్మన్ అంబాసిడర్ డా.బీఎం వినోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

2లో...

## వీధి కుక్కలతో భయం.. భయం

- ఇంట్లో నుంచి బయటికి రావాలంటే భయపడుతున్న జనం
- రోజురోజుకు పెరిగిపోతున్న వీధి కుక్కలు
- చిన్నారులపై దాడులు
- రాత్రివేళలో బయటకు వెళ్లాలంటే భయం భయం
- ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోని అధికారులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : వీధి కుక్కలు చిన్నారులపై, వృద్ధులపై, వాహనదారులపై దాడులు చేసి కరవడంతో తీవ్ర భయాందోళనలకు గురౌవుతున్నారు. జగిత్యాల జిల్లాలో జగిత్యాల కోరుట్ల, మెట్‌పల్లి, రాయికల్, ధర్మపురి ఐదు మున్సిపాలిటీలతో పాటు 20 మండలాలు ఉన్నాయి. ప్రతిరోజు వృద్ధులు మహిళలు పాఠశాల విద్యార్థులు వాహనదారులు కుక్కలతో సహవాసం చేస్తున్నారు. ప్రతిరోజు పాఠశాలకు వెళ్ళుతున్న విద్యార్థులపై రాత్రివేళలో వాహనదారులపై రోడ్డు వెంట నడుస్తున్న మనుష్యులపై కుక్కలు వెంటపడి తరుముకుంటూ గాయపరచడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జగిత్యాల పట్టణంలోని పోచమ్మవాడ, కృష్ణ నగర్ పాత బస్టాండ్ జంబిగద్దె విద్యానగర్ పురానిపేట్ ధరూర్ క్యాంపు, కిలాగడ్డ, సంతోష్‌నగర్‌తో పాటు తదితర ప్రాంతాలలో గుంపులు గుంపులుగా కుక్కలు ఉంటూ రాత్రి వేళలో మధ్యాహ్నం వేళలో రోడ్డు వెంట నడుచుకుంటూ వెళ్ళుతున్న వారిపై వాహనదారులపై ఒకేసారి దాడులు చేయడంతో తీవ్రగాయాల పాలవుతున్నారు.

2 లో..



## జమ్మికుంట ప్రజల మొర ఆలకించండి

**రైళ్లు రద్దు అయినాయి.. బతుకమ్మ పండుగకు బస్సులు నడపండి**

2లో...




జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: " కొండ నాలుకకు మందు వేస్తే.. ఉన్న నాలిక ఊడిపోయినట్లు " హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట మండలం వావిలాల, మామిడాలపల్లి, జమ్మికుంట పట్టణం నుండి రోజుకు మూడు ఆర్టీసీ సూపర్ ఎక్స్‌ప్రెస్, లక్జరీ బస్సులు గతంలో నడిచేవి. సంవత్సరాల కాలంగా ఆశించిన ఆదాయం ఈ రూట్ నుండి రాలేదన్న కుంటి సాకులు చూపెట్టి హుజురాబాద్ డిపో అధికారులు ఆ మూడు బస్సులను రద్దు చేసి, హుజురాబాద్-హైద్రాబాద్‌కు నడుపుతుండడంతో జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట మూడు మండలాల ప్రజలు సంవత్సరకాలంగా రాష్ట్ర రాజధాని హైద్రాబాద్‌కు వెళ్లడానికి ఉన్నత చదువులు చదివే విద్యార్థులు, వ్యాపారులు, ఉద్యోగులు, ప్రాణాప్రాయం నుండి బయట పడుటకు కార్పోరేట్ ఆసుపత్రులకు వెళ్లే వారు, నాయకులను కలవడానికి కార్లు, రైళ్లు తప్ప.. ఇంత కాలంగా ఆర్టీసీ బస్సే కరువైపోయింది.

## వైద్య సేవలను ప్రజలు మరింత విస్తృతంగా వినియోగించుకోవాలి

**జిల్లా ఆసుపత్రిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యే**



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: రోగుల కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా కల్పించిన వసతులు, వైద్య సేవలను ప్రజలు మరింత విస్తృతంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుతో కలిసి పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి, మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటి శస్త్ర చికిత్స విభాగం, చిన్న పిల్లల వైద్య విభాగం, డిఈఐసి, ఎసి పేయింట్ రూంలు, ఔట్ పోస్ట్, డెంటల్ విభాగంలో పరికరాలు ప్రారంభించారు.

2లో...

## శాస్త్రీయ సహాయాలతో సామర్థ్యాలను మెరుగుపరుచుకోవచ్చు



**రామగుండం పోలీస్ కమిషనరేట్ తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ మీట్‌లో పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: చట్టాల అమలు, అంతర్గత భద్రత, నేరాలను శాస్త్రీయంగా గుర్తించడం, దర్యాప్తు చేయడం, శాస్త్రీయ సహాయాలతో సామర్థ్యాలను మెరుగు పరుచుకోవచ్చని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు.

16లో...

# గల్ఫ్ కార్మికుల కోసం ప్రవాసీ ప్రజావాణి

మొదటి పేజి తరువాయి...

ప్రభుత్వం ప్రతి మంగళ,శుక్రవారాలలో నిర్వహిస్తున్న ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణ,పరిష్కార వ్యవస్థలోనే ప్రవాసుల కోసం ఒక ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేశారు.గల్ఫ్ దేశాల్లోపనిచేస్తున్న తెలంగాణ కార్మికుల సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవో ప్రకారం ప్రవాసీ ప్రజావాణి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమన్వయంతో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిల సమక్షంలో ప్రవాసీ ప్రజావాణి కేంద్రం ప్రారంభోత్సవానికి సన్నాహాలు చేస్తున్నామని వినోద్‌కుమార్ తెలిపారు. ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షులు జి.చిన్నారెడ్డి, ప్రజావాణి నోడల్ అధికారి దివ్యాదేవరాజన్, టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ బి.మహేష్‌కుమార్‌గౌడ్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి,పలువురు ప్రజాప్రతినిధులు, గల్ఫ్ కార్మిక కుటుంబాలు,గల్ఫ్ సంఘాల నాయకులు పాల్గొనే ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని టిపిసిసి ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి తెలిపారు.



# వీధి కుక్కలతో భయం భయం

మొదటి పేజి తరువాయి...

రాత్రిళ్లు ఇబ్బందులు.. జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఇదే కుక్కల,బెడద ఉద్యోగులు చిన్న చిన్న వ్యాపారస్తులు,వ్యాపారాలు ముగించుకొని ఇండ్లకు వెళ్లే సమయంలో కుక్కలు ఎక్కడ మీద పడుతాయో భయం భయంగా ఇంటికి వెళుతున్నట్లు పలువురు పేర్కొంటున్నారు.అంతేకాకుండా పలు వీధుల్లో పిచ్చి కుక్కలు తిరుగుతూ ఒంటరిగా వెళుతున్న వారిపై దాడులు చేసి కరవడంతో వైద్య చికిత్సలు చేసుకుంటూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని పలువురు వాపోతున్నారు.కుక్కల నివారణకై పట్టణంలోని టిఆర్‌నగర్‌లో షెడ్ ఏర్పాటు చేసి కుక్కలు తరలించి వాటిని కుటుంబ నియంత్రణ చేయడానికి అధికారులు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.కాని ప్రారంభించిన వారం పదిరోజులు మాత్రమే పట్టణంలోని కుక్కలను తరలించి కుటుంబ నియంత్రణ చేశారు.కానీ ఇప్పటి వరకు మళ్లీ కుక్కల తరలించి చికిత్సలు చేయకపోవడంతో మళ్లీ వీధులలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి.ఇప్పటికైనా సంబంధిత అధికారులు జగిత్యాల జిల్లాతో పాటు జిల్లా కేంద్రంలో పలువీధులలో ఉన్న కుక్కలను తరలించి కుటుంబ నియంత్రణ చికిత్సలు చేయాలని విద్యార్థులు వృద్దులు మహిళలు వాహనదారులు రాత్రి వేళలో రోడ్డుపై వెళుతున్న పాదాచారుల చిన్నారులను కుక్కల దాడుల నుంచి కాపాడాలని పలువురు కోరుతున్నారు.

**అవస్థలు పడుతున్నాం**

**గురునాథం మల్లేశం,హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీ గార్డు, నాయుడు చౌరస్తా,హనుమాన్ వాడ,జగిత్యాల**



కుక్కలు చాలా ఇబ్బంది పెడుతున్నాయి. నేను బ్యాంక్‌లో డ్యూటీ ముగించుకొని రాత్రి ఇంటికి వెళ్తుంటే గట్టిగా అరుస్తూ పైపైకి వస్తున్నాయి.ఏ వైపు నుండి కుక్కలు వస్తాయో తెలియదు.ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఇంటికి చేరాల్సి వస్తుంది.

**కుక్కలు చాలా పెరిగాయి**

**అరుముళ్ల రంజిత్,తులసినగర్,జగిత్యాల**



జగిత్యాల పట్టణంలో ప్రతివార్డులో కుక్కలు చాలా పెరిగాయి.రోడ్డు పొడుగున ఇండ్ల వద్ద ఉండడంతో నడవాలి అంటే భయం వేస్తోంది.పగటిపూడనే వాటిని చూస్తేనే భయం వేస్తోంది.కుక్కలను అరికట్టే చర్యలు తీసుకోవాలి.





# జమ్మికుంట ప్రజల మొర ఆలకించండి

మొదటి పేజి తరువాయి...

ఉన్నపలంగా దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులు ఈ నెల 24వ తారీఖు నుండి ఆక్టోబర్ 8వ తారీఖు వరకు బలార్షా, ఖాజీపేట సెక్షన్ల మధ్య రైల్వే ట్రాక్ పనులు జరుగుతుండడంతో రామగిరి ప్యాసింజర్, భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్, తెలంగాణ ఎక్స్‌ప్రెస్, భద్రాచలం సింగరేణి ఫాస్ట్ ప్యాసింజర్ రైలు బండ్లు రద్దు అవడంతో.. ఈ ప్రాంత ప్రజలు హైద్రాబాద్‌కు వెళ్లాలన్న.. హైద్రాబాద్ నుండి ఈ మూడు మండలాలకు రావాలన్న హుజురాబాద్, హన్మకొండ, కరీంనగర్ ప్రాంతాలకు వెళ్లి ఆర్టిసీ బస్సులను ఆశ్రయించవల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర రాజధాని హైద్రాబాద్ ఇతర సుదూర ప్రాంతాల నుండి జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట మండలాలకు, మండలాలోని గ్రామాలకు రావడానికి ఎలాంటి రైళ్లు, బస్సుల సౌకర్యం లేకపోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గత మూడు రోజులుగా సిర్పూర్ కాగజ్‌నగర్ మొదలుకుని, ఖాజీపేట వరకు రైళ్లు రద్ధవడంతో మధ్యలో ఉన్న జమ్మికుంట, ఉప్పల్, బిజిగిరిషరీఫ్ ప్రాంతాలలో ప్రయాణికులు లేక రైల్వే స్టేషన్లు బోసిపోతున్నాయి. ఈ సెక్షన్‌లో కేవలం సూపర్ ఫాస్ట్ రైళ్లు మాత్రమే నడుస్తుండడం అవి ఈ స్టేషన్‌లలో హాల్టింగ్‌లు లేకపోవడంతో ప్రజలు ఆవేదనకు గురవుతున్నారు. వ్యాపారకేంద్రమైన జమ్మికుంట నుండి హైద్రాబాద్‌కు గతంలో 40 సంవత్సరాల పాటు ఏ విధంగానైతే హైద్రాబాద్‌కు బస్సులు నడిచేవో.. ఆ విధంగా బస్సులు నడపాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు పట్టణ ప్రజలు మూడు మాసాల క్రితం మొరపెట్టుకున్నారు. తక్షణమే ఒక బస్సు ఇక్కడి నుండి నడిపిస్తానని మంత్రి మాట ఇచ్చిన ఈ రోజు వరకు అమలు కాకపోవడంతో జమ్మికుంట పట్టణ ప్రజలు నిరుత్సాహానికి గురవుతున్నారు. ఇప్పుడు మరో పది రోజుల్లో సద్దుల



బతుకమ్మ, దసరా పండుగకు వచ్చిపోయే ప్రయాణికుల సౌకర్యార్థం తక్షణమే జమ్మికుంట ప్రాంతం నుండి ఉదయం పూట ఒక బస్సు, సాయంత్రం పూట ఒక బస్సు పున: రుద్దరించాలని ఈ ప్రాంత ప్రజలు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆక్టోబర్ 8వ తారీఖు వరకు రైళ్ల రద్దు ఉండడంతో ఆ తదుపరి రైళ్లు నడుస్తాయా..? లేక తిరిగి పొడగిస్తారా..? అన్న మిమాంసలో ఈ ప్రాంత ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటికైన జమ్మికుంట ప్రజల మొర ఆలకించండి అంటూ ప్రజలు విద్యార్థులు, వ్యాపార వర్గాలు, ఉద్యోగులు ఆర్టిసీ బస్సుల కోసం కళ్లల్లో వత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నారు. మూడు మండలాల ప్రజల కనీస అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని, ఈ ప్రాంతానికి చెందిన ప్రజా ప్రతినిధులు బసు ్సల పున:రుద్దరణకు కృషి చేయాలని మూడు మండలాల ప్రజలు చేతులెత్తి వేడుకుంటున్నారు.






# పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యవంతమైన సమాజానికి పునాది

**జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణంలో జిల్లా లీడ్ బ్యాంకు ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా ర్యాలీని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు.ఓల్డ్ హైస్కూల్ నుంచి మొదలైన ర్యాలీ తహశీల్ ఆఫీస్ మీదుగా పాత బస్టాండ్ దగ్గర మానవహారం ఏర్పాటు చేసి అనంతరం ప్రతిజ్ఞ చేయించారు.విద్యార్థులు,వివిధ బ్యాంకుల సంబంధిత శాఖల అధికారులు ,మహిళా సంఘాల సభ్యులు,సీనియర్ సిటిజెన్స్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ మాట్లాడుతూ స్వచ్ఛ్ భారత్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతా హిసేవా కార్యక్రమాలు 15 రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.జగిత్యాల జిల్లాను పరిశుభ్రంగా ఉంచడానికి పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పుడు కృషి చేస్తున్నారని అందుకు ప్రజలు కూడా సహకరించాలని కోరారు.చెత్తను రోడ్లపై వేయకుండా చెత్త డబ్బాలలో మాత్రమే వేయాలని అలాగే తడి చెత్త,పొడి చెత్త వేరు చేయాలని సూచించారు.చెత్తను రోడ్లపై వేయడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తి విషజ్వరాలు వ్యాపించే అవకాశం ఉందని అందుకే ప్రతి ఒక్కరు చెత్త వాహనాలకు చెత్తను అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్‌కుమార్,డిఆర్డీఏ పిడి రఘువరన్,డిడబ్ల్యూఓ నరేష్,ఆర్డీవో మధుసూదన్,జిల్లా ఎఫ్ఎల్సీ కోట మధుసూదన్,వివిధ బ్యాంకుల,శాఖల అధికారులు,మహిళా సంఘాల సభ్యులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వైద్య సేవలను ప్రజలు మరింత విస్తృతంగా వినియోగించుకోవాలి

మొదటి పేజి తరువాయి...

బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుతో కలిసి పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి, మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటి శస్త్ర చికిత్స విభాగం, చిన్న పిల్లల వైద్య విభాగం, డిఈఐసి, ఎసి పేయింట్ రూంలు, ఔట్ పోస్ట్, డెంటల్ విభాగంలో పరికరాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో నేడు ప్రారంభించుకున్న నూతన పరికరాలు, విభాగాల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఆర్థోపెడిక్, కంటి శస్త్ర చికిత్స, డెంటల్ విభాగం, చిన్న పిల్లలకు వైద్య సదుపాయాలు అందుబాటులోకి తెచ్చామని, వీటిని ప్రజలు సంపూర్ణంగా వినియోగించుకోవాలని కోరారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రిలో పోలీస్ ఔట్ పోస్ట్, కంటి శస్త్ర చికిత్స విభాగం, చిన్న పిల్లల వైద్య సదుపాయాలు, డెంటల్ పరికరాలు, మొదలగు సేవలు కొత్తగా ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, ఆర్ఎంఓ డాక్టర్ రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులున్నారు.



# ఎంత కష్టం.. ఎంత కష్టం.. భర్త అంత్యక్రియల కోసం.. భార్య వేడుకోలు..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:





పాలక ప్రభుత్వాలు 78 సంవత్సరాలుగా ప్రజలను పాలిస్తునే ఉన్నాయి. దారిద్రరేఖకు ఎవరు ఎగువన ఉన్నారో..? ఎవరు దిగువన ఉన్నారో..? రేషన్ కార్డులను సూచికలుగా గుర్తిస్తున్నారు. నేటి సమాజంలో మానవ సంబంధాలు.. ఆర్థిక సంబంధాలుగా మారిపోయి. డబ్బు ఉన్న వారు.. డబ్బు లేనివారు.. రెండు గానే నిలిచిపోయారు. ఆనారోగ్యంతో మృత్యువాత పడ్డ నిరుపేదకు అంత్యక్రియలు నిర్వహించేందుకు చిల్లిగవ్వలేని ఆ నిరుపేద కుటుంబానికి ఎంత కష్టం.. ఎంత కష్టం. వచ్చి పడింది. ఈ దీనస్థితిని చూసి గ్రామస్తులు ముందుకు వచ్చి ఊదారంగా సహాకారం అందించిన హృదయ విదారక సంఘటన కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం ధర్మారాజుపల్లి గ్రామంలో సభ్యసమాజాన్ని కంటనీరు పెట్టించింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. ధర్మారాజుపల్లి గ్రామంలోని కొట లక్ష్మణ్ (50), ఆయన భార్య ప్రేమలత ఇద్దరు కూతుళ్లతో కూలినాలి చేసుకుని జీవనం సాగిస్తున్నారు. సొంత ఇళ్లు కూడ లేక ఆ గ్రామంలోనే ఒ అద్దె రేకుల షెడ్లో జీవనం గడుపుతున్న తరుణంలో ఆ కుటుంబంలో ఒక్కసారిగా విధి వక్రీకరించింది. లక్ష్మణ్ అనారోగ్యానికి గురై మెదడులో రక్తం గడ్డకట్టడంతో హుటాహుటిన వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు. అప్పు.. సప్పు చేసి అస్పత్రులు చుట్టు తిరిగిన రోగం నయంకాక.. కార్పోరేట్ అసుపత్రులలో వైద్య ం అందించే ఆర్థిక స్థోమత లేకపోవడంతో బుధవారం లక్ష్మణ్ మృతి చెందాడు. వరంగల్ నుండి స్వగ్రామం ధర్మారాజుపల్లికి లక్ష్మణ్ మృతదేహాన్ని తీసుకురాగ.. ఇళ్లు అద్దెకు ఇచ్చిన వారు తమ ఇంటి ముందు మృతదేహాన్ని వేయద్దు అంటూ మొండికేయడంతో.. ఊరిబయట పాల్తిన్ కవర్తో చిన్న డేరాలాగా వేసి, వర్షంలో తడవకుండా మృతదేహాన్ని వేసారు. మధ్యాహ్నం కావస్తున్న అంత్యక్రియల ఊసులేకపోవడంతో గ్రామస్తులు వారిని ప్రశ్నించగా.. చేతిలో చిల్లిగవ్వ లేకపోవడంతో లక్ష్మణ్ భార్య ప్రేమలత రెండు చేతులు పైకెత్తి అంత్యక్రియలకు ఆర్థిక సహాకారం వేడుకోవడంతో అక్కడున్న గ్రామస్తులు ఒక్కసారిగా కన్నీటి పర్యాంతమయ్యారు. అందరు ముందుకు వచ్చి తల కొంత అంత్యక్రియలకు ఆర్థిక సహాకారం అందించారు. వారి బంధువులు కొంత సహాయం అందించగా.. తండ్రి అంత్యక్రియలకు కూతురు కుండ పట్టి దహనసంస్కారాలకు బయలుదేరడంతో ధర్మారాజుపల్లి గ్రామంలోని ప్రజలు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఇంత పెద్ద దేశంలో.. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా చెప్పుకుంటున్న మన తెలంగాణలో చనిపోయిన నాడు దహన సంస్కారాలకు చేతిలో చిల్లి గవ్వలేని కుటుంబాలు ఇంక ఉన్నాయంటే.. మన పాలకులు ప్రజల కోసం ప్రజా జీవితాల కోసం.. గుండెల మీద చేయి వేసుకుని అందరం ఆత్మ పరిశీలన చేసుకోవాలని మనందరం కోరుకుందాం..

## నేరాలు-దారుణాలు

## ఉప్పల్ లో గంజాయి స్వాధీనం

### - ఇద్దరు మహిళలు అరెస్టు

కమలాపూర్, ప్రభాత వార్త:



బుధవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలో పోలీసులు పెట్రోలింగ్ లో తిరుగుతుండగా ఉప్పల్ బస్టాండ్ వద్ద ఇద్దరు మహిళలు నర్సంపేట నివాసి మంతోజు స్వరూప (50), ఉప్పల్ నివాసి ఎండి. షామిన్ (45) అనుమానస్పందంగా కనిపించడం తో వారిని అదుపులోకి తీసుకోని పోలీసులు విచారణ జరిపారు. వారి నుంచి 17900 విలువైన 2 కిలోల నిషేదిత ఎండు గంజాయి, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వీరిద్ధరూ గతంలో కూడా గంజాయి సప్లై చేస్తూ పోలీసులకు పట్టుబడి జైలుకు వెళ్ళారు. వీరు తక్కువ ధరలకు కొనుగోలు చేసి గంజాయి వినియోగదారులకు ఎక్కువ ధరలకు అమ్ముతూ అధిక మొత్తం లాభాలు పొందుతున్నారు. వారి వద్ద లభించిన గంజాయి, రూ. 17900, 3 మొబైల్ ఫోన్స్ ని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కి తీసుకొచ్చి వారిని అరెస్టు చేసి రిమాండ్ కి పంపించినట్లు సిఐ హరికృష్ణ తెలిపారు.

## దొంగతనం కేసులో వ్యక్తికి 18 నెలల కఠిన కారాగార జైలు శిక్ష, జరిమానా

వేములవాడ, ప్రభాతవార్త.

దొంగతనం కేసులో ఓ వ్యక్తికి 18 నెలల కఠిన కారాగార శిక్షతోపాటు 1000 రూపాయల జరిమానా విధిస్తూ వేములవాడ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి జ్యోతిర్మయి బుధవారం తీర్పు వెల్లడించారు. ఈ మేరకు ఇందుకు సంబంధించిన వివరాలను వేములవాడ పట్టణ సిఐ వీర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. వేములవాడ పట్టణానికి చెందిన మోత్కుపల్లి ఎల్లయ్య అనే వ్యక్తి షాప్లో కాష్ కౌంటర్ నుంచి ఆదిలాబాద్ జిల్లా దండేపల్లి మండలం, లక్ష్మికాంతపురం గ్రామం ప్రస్తుతం వేములవాడ టౌన్కు చెందిన కాశెట్టి వెంకటేష్ అనే వ్యక్తి 50వేల రూపాయలు ఈ నెల 15న అపహరించాడని తెలిపారు. బాధితుని ఫిర్యాదు మేరకు వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి నిందితున్ని రిమాండ్కు తరలించామని, విచారణ అనంతరం విచారణ అధికారి ఎస్ఐ అంజయ్య కోర్టులో ఛార్జి షీట్ దాఖలు చేయగా, సిఎంఎస్ ఎస్ఐ రవీందర్ నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ సురేష్ కోర్టులో సాక్షులను ప్రవేశ పెట్టారని, ప్రాసిక్యూషన్ తరుపున విక్రాంత్ కేసు వాధించగ, పూర్వ పరాలు పరిశీలించిన న్యాయమూర్తి జ్యోతిర్మయి నేరస్తుడు కాశెట్టి వెంకటేష్కు శిక్ష, జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు సిఐ వివరించారు.

## అనారోగ్యంతో ఆటో డ్రైవర్ మృతి

### - చందాలతో అంత్యక్రియలు

చందుర్తి, ప్రభాతవార్త.

అనారోగ్యంతో ఓ ఆటో డ్రైవర్ మృతి చెందడంతో గ్రామస్తులు చందాలు సేకరించి, అంత్యక్రియలు నిర్వహించిన సంఘటన చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం వాసం ప్రసాద్ (32) అనే ఆటో డ్రైవర్ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతూ బుధవారం మృతి చెందాడు. నిరుపేద కుటుంబం కావడంతో గ్రామస్తులు చందాలు సేకరించి, అంత్యక్రియలు నిర్వహించారు. మృతునికి భార్య కీర్తన, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

వేములవాడ, ప్రభాతవార్త.

సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టిఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ డిమాండ్ చేశారు. వేములవాడలోని ఎస్ఆర్ఆర్ గ్రాండ్ హోటల్లో తెలంగాణ 6 ప్రధాన దేవాలయాల జెఎసి ఉద్యోగుల సమావేశం జెఎసి రాష్ట్ర అధ్యక్షులు గజవెల్లి రమేష్ బాబు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ దేవాలయాల ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా హెల్త్ కార్డ్స్ జారీ చేయాలన్నారుజిల్లా అధ్యక్షులు ఎలుసాని ప్రవీణ్ కుమార్, కార్యదర్శి గాజుల సుదర్శన్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, సిదిపేట జిలా ంల అధ్యక్షులు జి.పరమేశ్వర్, కె.విక్రమ్ రెడ్డి, నిర్మల్ జిల్లా అధ్యక్షులు వేముల ప్రభాకర్, కార్యదర్శి కె.రవి కుమార్ తదితరులున్నారు.

## దొంగతనం కేసులో వ్యక్తికి జరిమానా

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



దొంగతనం కేసులో ఒక వ్యక్తికి 18 నెలలు కఠిన ఖారాగారా శిక్ష, 1000 రూపాయల జరిమానా విధిస్తూ వేములవాడ ప్రథమశ్రేణి న్యాయమూర్తి జ్యోతిర్మయి బుధవారం తీర్పు వెల్లడించినట్లు వేములవాడ పట్టణ సిఐ వీర ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు సిఐ మాట్లాడుతూ... వేములవాడ పట్టణానికి చెందిన మోత్కుపల్లి ఎల్లయ్య అనే వ్యక్తి షాప్ లో క్యాష్ కౌంటర్ నుండి ఆదిలాబాద్ జిల్లా దండేపల్లి మండలం లక్ష్మికాంతాపూరం గ్రామం (ప్రస్తుతం వేములవాడ టౌన్) చెందిన కాశెట్టి వెంకటేష్ అనే వ్యక్తి 50 వేల రూపాయలను 15.08.23 రోజున దొంగతనంకు పాల్పడగా బాధితుని ఫిర్యాదు మేరకు వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్ కి తరలించారు. విచారణ అనంతరం విచారణ అధికారి ఎస్ఐ అంజయ్య కోర్టులో చార్జీషీట్ దాఖలు చేయగా సిఎంఎస్ ఎస్ఐ రవీందర్ నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ సురేష్ కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టారు. ప్రాసిక్యూషన్ తరపున విక్రాంత్ కేసు వాధించగా పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి జ్యోతిర్మయి నేరస్తుడు కాశెట్టి వెంకటేష్ కు 18 నెలల కఠిన కారాగార జైలు శిక్షతో పాటు 1000 రూపాయల జరిమానా విధించడం జరిగిందని పట్టణ సిఐ వీర ప్రసాద్ తెలిపారు.

## రైతు వేదికలో గ్రామీణ మంచినీటి సహాయకులకు శిక్షణ

బోయినిపల్లి, ప్రభాత వార్త:



తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల రైతు వేదికలో గ్రామీణ మంచినీటి సహాయకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోజుల పాటు జరుగనుంది. కాగా బుధవారం మొదటి రోజు చేతి పంపు రిపేరింగ్ శిక్షణ, 27న నీటిలో నాణ్యత గురించి శిక్షణ, మూడవ రోజు పంపుసెట్లు రిపేరింగ్ వాటిలో లోపాల గురించి వచ్చే నెల 08 న గ్రామానికి సంబంధించిన మంచినీటి పైపులైన్ సంబంధించి శిక్షణ కార్యక్రమం ఉంటుందని జడ్పి సిఈవో ఆర్డబ్ల్యూఎస్ డిఈ ప్రేమ్ చంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో జయలీల, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అభిషేక్ రావు, ఎంపివో శ్రీధర్, ఆర్డబ్ల్యూఎస్ హెల్పర్స్, మండలంలోని 23 గ్రామాలకు సంబంధించిన గ్రామ మంచినీటి సహాయాకులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యంతో ప్రయాణికుల ఇబ్బందులు

శంకరపట్నం, ప్రభాత వార్త:



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వంలో ప్రతి మండల కేంద్రానికి ఆర్టీసి బస్టాండ్ నిర్మించింది. అలా నిర్మించిన బస్టాండ్లలో నేటి కొన్ని మండలాలలో వినియోగంలో లేనివి ఉన్నాయి. కరీంనగర్ జిల్లా శంకర పట్నం మండల కేంద్రంలో జాతీయ రహదారి పక్కన కొందరు గ్రామస్థుల చొరవతో ప్రభుత్వ స్థలంలో ఆర్టీసి బస్టాండ్ నిర్మాణం జరిగి 2000 సంవత్సరంలో పూర్తంది కానీ అసౌకర్యాల కారణంగా బస్టాండ్ ఉపయోగంలోకి రాలేదు. కొన్నిసార్లు ఆర్టీసి అధికారులు పోలీసుల సహాయంతో ప్రయాణికులను, బస్సులను బస్టాండ్ లోకి మళ్ళించి ప్రయత్నించిన విఫలమైంది. కానీ 2019 లో గ్రామస్థులు, అధికారుల సహాయంతో తిరిగి ప్రయత్నించగా సఫలం అయింది. కొన్నాళ్ళకి బస్టాండ్ అధికారిని నియమించారు. ఆన్ డ్యూటి గా విధులు నిర్వహించిన అధికారి బస్టాండ్ అభివృద్ధికి దోహదం చేశారు. బస్టాండ్ లోని పెద్ద నూతిని స్థానికుల సహాయంతో పూజ చేసి భూమికి సమాంతరం చేశారు. అదే విధంగా ప్లాట్ ఫామ్ లకు బోర్డులు, ప్రయాణికుల కోసం కుర్చీలు, అనౌన్స్మెంట్ కోసం మైక్ సెట్, ఆహ్లాదం కోసం పూల మొక్కల కుండీలు పట్టణాలలోని బస్టాండ్ల తరహా అభివృద్ధికి కృషి చేశారు. దీంతో మండలంలో ఆర్టీసి బస్టాండ్ కీలకంగా మారింది. ఇప్పటి వరకు గత అధికారి హయంలో జరిగిన అభివృద్ధి తప్ప కొత్తగా ఏమి కనిపించడం లేదని, చిన్న చిన్న చినుకులకే బురదమయవుతున్న బస్టాండ్ ని గుంతలు పడిన సిసి రోడ్డుని చూస్తే అర్ధమవుతుందని, దీంతో అధికారుల నిర్లక్ష్యం ప్రస్ఫుటమవుతుందని ప్రయాణికులు వాపోతున్నారు. తేలికపాటి వర్షాలకే చిత్తడవుతున్న బస్టాండ్ లోనికి రావడానికి ఇబ్బంది కరంగా ఉందని ప్రయాణికులు తెలిపారు.

## ఖుర్ ఆన్, ప్రవక్త జీవిత బోధనలను ప్రచారంతో అపోహలు, అపార్థాలను దూరం చేయవచ్చు

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఖుర్ ఆన్, ప్రవక్త జీవిత బోధనలను ప్రచారం చేయడంతో అపోహలు, అపార్థాలను దూరం చేయవచ్చని జమా అతే ఇస్లామీ హిందూ ఉపాధ్యక్షులు, ఉద్యమ కన్వీనర్ క్వాజీ మొహమ్మద్ నిజామీ, గోదావరిఖని యూనిట్ అధ్యక్షులు మేరాజ్ అహ్మద్ అన్నారు. బుధవారం గోదావరిఖనిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముందుగా మహమ్మద్ ప్రవక్త చూపిన జీవని, మహ్మద్ ప్రవక్త బోధనలు అనుసరణీయం స్వామి లక్ష్మి శంకరాచార్య పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ సమావేశంలో మహమ్మద్ ఫసియుద్దీన్, ముస్తాఫా, అహ్మద్ పాషా, అబ్దుల్ రజాక్, ఖాజా మొయినుద్దీన్, అక్బర్, సబీరా నాజ్, హమీదా బేగం, అథియా షుగిఫ్తా తదితరులున్నారు.

## ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల ఏరియా ఆస్పత్రిలో ప్రపంచ ఫార్మసిస్ట్ వేడుకలను ఘనరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేసి, కేక్‌కట చేశారు. అనంతరం గ్రేడ్‌వన్ ఫార్మసిస్ట్ పి.అనూక్‌కుమార్, సీనియర్ ఫార్మసిస్ట్ సి.ఉదయ్ ప్రసాద్, చిరంజీవి, అనురాధ, శైలజ, ఫార్మసిస్టులను ఆర్‌ఎంఓ డాక్టర్ వినోద్‌కుమార్, డాక్టర్ చైత్య సుధా గైనకాలజిస్ట్, డాక్టర్ రమేష్, డాక్టర్ రవికాంత్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ గంగాధర్‌లు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో ఫార్మసిస్టు కీలక వ్యక్తులు, వైద్య ఆరోగ్య రంగంలో ఫార్మసిస్టుల పాత్ర ఎంతో కీలకమైందని, మందుల తయారీ నుండి వాటి నాణ్యత ప్రమాణాలను పర్యవేక్షించుట, వ్యాధిగ్రస్తులకు మంచి మందులు వినియోగం పట్ల తగు సూచనలు, సలహాలు ఇవ్వడం వాటి దుష్ఫలితాలు పట్ల అవగాహన కల్పించడ లో ఫార్మసిస్ట పాత్ర వెలకట్టలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆస్పత్రి కేడర్ల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యాసామాగ్రి పంపిణీ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



సంస్కృతీ సేవా సమితి వెల్ఫేర్ సొసైటీ కోరుట్ల గౌరవ వ్యవస్థాపకులు జీకారి నరేందర్ జన్మదిన సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌కుమార్ ఆధ్వర్యంలో అల్లమయ్యగుట్ట ప్రాంతంలోని బీసీ కాలనీలో గల ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు విద్యాసామాగ్రి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, సంస్కృతీ సేవా సమితి నాయకులు పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షున్ని సన్మానించిన జువ్వాడి

కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర కాం గ్రెస్ పార్టీ టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌ను గాంధీభ వన్‌లో కలిసి రాష్ట్ర కాం గ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సన్మానించారు. ఇటీవల నూతనంగా నియమితులైన పీసీసీ అధ్యక్షునికి పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో సన్మానించారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి కోరుట్ల నియోజకవర్గంలోని 100పడకల ఆస్పత్రికి సంబంధించిన 54మంది వైద్య సిబ్బంది ఇతర టెక్నికల్ సిబ్బంది డాక్టర్ పోస్టులు ఉన్నాయని వీటన్నింటిని తక్షణం భర్తీ చేయాలని, వైద్య పరికరాలను కూడా తక్షణం ఆస్పత్రికి మంజూరీ చేయాలని వినతిపత్రం అందజేశారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారని జువ్వాడి కృష్ణారావు తెలిపారు.

## పభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో స్వచ్ఛత పై మానవహారం

జమ్మికుంట, ప్రభాత వార్త:



స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా బుధవారం జమ్మికుంట బాలికల ఉన్నత పాఠశాలలో స్వచ్ఛత పై మానవహారంతో పాటు తడి, పొడి చెత్త సేకరణ పై అవగాహన ప్రతిజ్ఞ చేయించడం జరిగిందని మున్సిపల్ అధికారి ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు స్వచ్ఛతో భాగస్వాములు కావాలని, పరిసరాలను శుభ్రం చేసుకుంటే అనారోగ్యాల బారిన పడకుండా రక్షించుకోవచ్చునని, స్కూల్ ఆవరణలో చెత్త వేయకుండా డస్ట్ బిన్ డబ్బాలో వేయాలని తగు సూచనలు చేశారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా కీ భాగీదారీలో డ్రాయింగ్ కాంపిటేషన్

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త



కోరుట్ల మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా కల్లూర్‌రోడ్‌లో జడ్పీటీసీ బాలికల పాఠశాలలో ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను, తడి, పొడి చెత్త వేరు చేసే విధానాన్ని వివరించి డ్రాయింగ్ కాంపిటేషన్ నిర్వహించారు. ఈ పోటీల్లో 282విద్యార్థులు వేసిన డ్రాయింగ్స్ స్వచ్ఛత అద్దం పట్టేలా ఉన్నాయని, ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా కోరుట్లను స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దుకోవచ్చని మున్సిపల్ క మీషనర్ తిరుపతి అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ సానిటరీ ఇన్స్‌పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ గోనెల మహేష్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రవాసీ ప్రజావాణి ప్రత్యేక కౌంటర్ ప్రారంభం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

ప్రజాభవన్లో గల్ఫ్ బాధితుల కోసం ఏర్పాటు చేసిన ప్రవాసీ ప్రజావాణి ప్రత్యేక కౌంటర్‌ను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌లు ఈనెల 27న ప్రారంభించనున్నట్లు సీఎస్‌ఆర్ ఫౌండేషన్ అధినేత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెన్నమనేని శ్రీనివాస్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేపట్టినప్పటి నుండి నేటి వరకు కోరుట్ల నియోజకవర్గ గల్ఫ్ బాధిత కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సది ్వనియోగం చేసుకోవాలని కోరారు.

## భాషా సామర్థ్యాల సాధనకు కృషి చేయాలి

మేడిపల్లి, ప్రభాతవార్త



బాలబాలికల్లో ధారళంగా చదవడం, చదివిన దానిని అర్థం చేసుకోవడం, స్వీయ రచన చేయగల్గడం వంటి భాషా సామర్థ్యాల సాధనకు తెలుగు భాషోపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని మేడిపల్లి మండలంలోని కల్వకోట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సముదాయం ప్రధానోపాధ్యాయులు అందె రాజేంద్రప్రసాద్ అన్నారు. మండలంలోని మేడిపల్లి, భీమారం మండలాలకు చెందిన తెలుగు భాషోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు వచ్చిన ప్రతి విద్యార్థిలో కనీస అభ్యసన స్థాయిలను పెంపొందే విధంగా ఉపాధ్యాయులు శాయశక్తులా శ్రమించాలని కోరారు. ఈ సమావేశంలో మండల విద్యాధికారి లలిత, తెలుగు రిసోర్స్ పర్సన్ చెరుకు మహేశ్వరశర్మ, మోతుకుల నారాయణగౌడ్, సీఆర్‌సీ రాధ, భాషోపాధ్యాయులు రాజేందర్, గంగరాజం, జ్యోతి, సముద్రాల లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## నవదుర్గా సేవా సమితి లోగో ఆవిష్కరణ

కోరుట్ల, ప్రభాతవార్త

శ్రీదుర్గా శరన్నవరాత్రులను పురస్కరించుకొని కోరుట్ల పట్టణంలో కావువాడలో నవదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే అమ్మవారి ఉత్సవాల కోసం నవదుర్గా సేవా సమితి లోగోలను కోరుట్ల సీఐ సురేష్‌బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుర్గా శరన్నవరాత్రులు భక్తి శ్రద్దలతో, శాంతియుతంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్, సీనియర్ పాత్రికేయులు చౌల నవీన్, సేవా సమితి సభ్యులు పుప్పాల నాగరాజు, నీలి షణ్ముఖ, గోనె ఆకాస్, శ్రీరాముల హేమంత్, అయిండ్ల రాహుల్, నీలి శ్రవణ్, రాధారపు ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.







## మహాలక్ష్మి పథకం సబ్సిడి పత్రాలను పంపిణి చేసిన నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి

కోరుట్ల రూరల్,ప్రభాతవార్త:



మండలంలోని జోగిన్‌పల్లి గ్రామంలో మహాలక్ష్మి పథకంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు చేతుల మీదుగా గ్యాస్ సిలిండర్ సబ్సిడి పత్రాలను బుధవారం రోజున పంపిణి చేశారు. నర్సింగరావు మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలను ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు.పేదవారిపై ఆర్థిక భారం తగ్గెల మహాలక్ష్మి పథకం యొక్క ఉద్దేశమన్నారు.గ్రామాల అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు.రైతుల 2లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు.అనంతరం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు గ్రామ నాయకులు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మార్కెట్ కమిటి ఛైర్మెన్ పన్నాల అంజిరెడ్డి, మండలాధ్యక్షుడు కొంతం రాజం,కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్‌రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమండ్ల సత్యనారాయణ,బీసీసెల్ మండలాధ్యక్షుడు ముక్కెర లింబాద్రి,మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సైదు గంగాధర్,గ్రామశాఖ అధ్యక్షుడు సహదేవ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజ్‌కుమార్,మాజీ సర్పంచ్ బద్దం నారాయణ,నాయకులు,రేషన్ డీలర్లు,మహిళలు పాల్గొన్నారు.

## ఇంచార్జ్ ఎంఈవో గా బాధ్యతలు స్వీకరించిన ఎర్ర రమేష్

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని కనగర్తి జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న ఎర్ర రమేష్ ను ఓదెల మండల నూతన ఇంచార్జ్ ఎంఈవో గా నియమించడంతో బుధవారం ఓదెల మండల విద్య వనరుల కేంద్రంలో నూతనంగా మండల విద్యాధికారిగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎర్ర రమేష్ ను పిఆర్‌టియు టిఎస్ ఓదెల మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎర్ర రమేష్ మాట్లాడుతూ... విద్యార్థుల, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈ. వెంకట్ రెడ్డి, రజాక్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గైని రమేష్ , ఉపాధ్యక్షులు ఏసుదాసు, ఏబూసి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## క్షయ నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల ఆసుపత్రిలో క్షయ నిర్ధారణ యంత్రాలు పరిశీలించిన జాతీయ బృందం క్షయ నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని ఎస్టీడిసి ఎపిడమాలజిస్ట్ డాక్టర్ రాజేశ్వరి అన్నారు.జగిత్యాల జిల్లా ఆసుపత్రిలోని క్షయ నిర్ధారణ కేంద్రాన్ని బుధవారం సాయంత్రం పరిశీలించారు. ఆసుపత్రిలోని వసతులు యంత్రాలను చెన్నై నుంచి వచ్చిన ప్రత్యేక బృందం పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు.జిల్లాలో క్షయ నియంత్రణ చేపట్టిన చర్యలు సంతృప్తికరంగా ఉన్నాయని ఆరోగ్య ఉపకేంద్ర పరిధిలో క్షయ నివారణకు చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జాతీయ బృంద సభ్యులు డా.అస్గర్,ఎన్ఐఆర్‌టి చెన్నై,దినేష్,సీనియర్ ఎల్‌టి,ఎన్ఐఆర్‌టి చెన్నయ్,డాక్టర్ రాజేశ్వరి,ఎపిడమాలజిస్ట్ హైదరాబాద్,రాధిక,మైక్రో బయాలజీ,సుధాకర్, సీనియర్ ల్యాబ్ టెక్నాలజిస్ట్,జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

**-నాణ్యత పరిమాణాలు పాటించాలి**

**-అధికారులు ప్రతిరోజు పరిశీలించాలి**

**-ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

పాఠశాలలు చేపట్టిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. జగిత్యాల పట్టణంలో ప్రభుత్వ పాఠశాలను పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ సందర్శించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని వీక్లి బజార్ ప్రభుత్వ పాఠశాలను మున్సిపల్ కమిషనర్ అధికారులు నాయకులతో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి బుధవారం సందర్శించి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలోని పలు సమస్యలను పరిశీలించి పనులు ప్రారంభించారు. సానిటేషన్, విద్యార్థులకు బోధకులకు త్రాగునీటి సమస్య పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్‌కి చైర్‌పర్సన్‌ని సూచించారు. పాఠశాల ఉపాధ్యాయులతో అధికారులతో మొదలైన పనులను పరిశీలించాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్, దేవేంధర్‌రెడ్డి, కౌన్సిలర్ దుర్గయ్య, మాజీ కౌన్సిలర్స్ దుర్గయ్య, మాజీ కౌన్సిలర్స్ పులి రాము, ఎలిగేటి నర్సయ్య, జిల్లా యూత్ నాయకులు గుండ మధు, మైనార్టీ కమిటీ సదర్ బారీభాయ్, గంగాధర్, సతీష్, నరేష్, అధికారులు వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో 139 మంది విద్యార్థులకు ఒకే మూత్రశాల

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ గ్రామం జాబితాపూర్ జెడ్పిహెచ్‌ఎస్‌లో విద్యార్థుల దయనీయ పరిస్థితి బహిర్భూమికి ఇంటికెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. జాబితాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో 77 మంది విద్యార్థులున్నారు. వారిలో 37 మంది బాలికలు 40 మంది బాలురు ఉన్నారు. ప్రాథమిక పాఠశాలలో 62 మంది విద్యార్థుల్లో 36 మంది బాలికలు 26 మంది బాలురు ఉన్నారు. గతంలో నిర్మించిన మరుగుదొడ్లు మూత్రశాలలు శిథిలావస్థకు చేరడంతో వాటి వినియోగం ప్రమాదకరమని వాడకం నిలిపివేయడం జరిగింది. వాటి స్థానంలో ఉపాధి హామీ కింద పాఠశాలకు ఒకటి చొప్పున రెండు మూత్రశాలల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. జూలై 7న రెండు మూత్రశాలలకు స్లాబులు పోయడం జరిగింది. పనులు కొనసాగుతుండగానే అర్ధంత ˆరంగా నిలిపివేయడంతో అప్పటి నుండి రెండు పాఠశాలల్లో ఉన్న మొత్తం 139 మంది విద్యా ర్థులకు ఒకే మూత్రశాల గతి అయ్యింది. బహిర్భూమికి విద్యార్థులు ఇంటికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడడంతో విద్యార్థులకు సమస్యలు ఎదురవుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి నిర్మాణ పనులు పునరుద్ధరించాలని విద్యార్థినిలు కోరుకుంటున్నారు.

# ఘనంగా పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు


జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మాజీ అధ్యక్షులు బిజెపి సిద్ధాంతకర్త పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ 108వ జయంతి వేడుకలు బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా నాయకులు వారికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణ రావు మాట్లాడుతూ 1937లో ఆర్‌ఎస్‌ఎస్ ప్రచారక్‌గా 1952లో భారతీయ జన సంఘ్ ఆవిర్భావం తర్వాత ఉపాధ్యక్షులుగా 1967 సంవత్సరంలో జనసంఘ్ జాతీయ అధ్యక్షులుగా పదవి బాధ్యతలు స్వీకరించి దేశానికి ఎన్నో సేవలు చేశారని కొనియాడారు. ఒక సాధారణ కుటుంబంలో పుట్టిన దీన్ దయాల్ ఉపాధ్యాయ సమాజం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప త్యాగ జీవి అని సమాజానికి ఆదర్శంగా నిలిచిన వారని అన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా పిఎం నరేంద్రమోడీ పరిపాలన కొనసాగిస్తున్నారని ప్రతి ఒక్క బిజెపి కార్యకర్తలు ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు అనుమల్ల కృష్ణహరి, కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, జిల్లా అధికార ప్రతినిధులు, మర్రిపెల్లి సత్యం, భూమి రమణ, జిల్లా కార్యదర్శి పెద్ద గంగారాం, బెజ్జారపు ప్రవీణ్, జగిత్యాల మండల అధ్యక్షులు నలువాల తిరుపతి, మేడిపల్లి మండల అధ్యక్షులు ముంజ శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కాయితి శంకర్, బిజెపి నాయకులు బద్దెల గంగరాజాం, కస్తూరి సత్యం, జున్ను రాజేందర్, దురిశెట్టి మమత, మామిడాల కవిత, ఇట్టే రాము, తదితరులు పాల్గొన్నారు.



## ఆరవ రోజుకి చేరిన శ్రీషిరిడి సాయిబాబా మందిరంలో దేవి వైభవం

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :



జిల్లా కేంద్రం బైపాస్ రోడ్డులోని శ్రీషిరిడి సాయి బాబా మందిరంలో ప్రముఖ పౌరాణిక వేద పండితులు పురాణ బ్రహ్మ బిరుదాం కితుడు, బ్రహ్మశ్రీ సభాపతి తిగుళ్ల విషు శర్మచే అంగరంగ వైభవంగా జరుగుతున్న దేవి వైభవం 6వ రోజుకు చేరింది. విషుశర్మ మహిషాసుర వధ, విశుంబాది రాక్షస సంహారం, జగదాంబ గురించి దేవతల స్తుతి, హరిచంద్రో పాఖ్యానం, ఘట్టాలను హృద్యంగా వర్ణించారు. కార్యక్రమం గురించిన భక్తుల స్పందన, కుమారి పూజ, సువాసిని పూజ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వేనయ్య, సంజయ్ పండిత్, అధ్యక్షులు డా. సతీష్‌కుమార్, లలితా మాత ఆలయం ఫౌండర్, చైర్మన్ స్వరూప సత్తయ్య, కార్యక్రమ నిర్వాహకులు మార లక్ష్మి నారాయణ, మార రాజేశం, మార కైలాసం, ప్రసాదాల ప్యాకింగ్ టి. రవిచంద్ర, కడలి రామకృష్ణరావు, తవుటు రాంచంద్రం, భక్తులు మాతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సయిద్ పాషాకు ఘన సన్మానం

భీమారం,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన యండి సయిద్ పాషాను ఆర్‌యుపిపిటి జగిత్యాల జిల్లా శాఖ పక్షాన భీమారం కాంప్లెక్స్ స్కూల్‌లో హిందీ కాంప్లెక్స్ సమావేశం సంద ర్భంగా విరామ సమయంలో భీమారం ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జవ్వాజి అశోక్, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జగిత్యాల జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి యాదవ్, హిందీ ఉపాధ్యాయులందరు ఘనంగా సన్మానించి అబినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు వందలకు పైగా ఉన్న పాఠశాలల్లో ఇతర సబ్జెక్టుల మాదిరిగా హిందికీ కూడా రెండు పోస్టులు మంజూరు చేయాలని త్రిభాష సూత్రంలో భాగంగా ప్రాథమిక స్థాయి నుండి హిందీని ప్రవేశపెట్టి ప్రాథమిక పాఠశాలల్లో తెలుగు, హిందీ ఉపాధ్యాయులన నియమించాలని హిందికీ ఉత్తీర్ణత మార్కులను 35కు పెంచాలని కోరారు. జోంగోని రాజేశం, వసంతరావు, మేన్నేని నీలిమ, టి. నారాయణ, గంగాధర్, రంగు రమేష్, లక్ష్మి, పద్మజా, రాపర్తి నర్సయ్య, బొంగోని మల్లేశం, కూరగాయల సురేష్, నరహరి తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల వార్త



## వాహనదారునికి డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ గ్రామం తాటిపల్లి రీజనల్ ట్రాన్స్పోర్ట్ ఆఫీస్ కార్యాలయంలో బుధవారం రోజున జగిత్యాల నియోజకవర్గం ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ స్వయంగా వెళ్లి డ్రైవింగ్ లైసెన్స్ రెన్యూవల్‌కి ధరఖాస్తు చేసుకోవడం జరిగింది. ప్రతి ఒక్క వాహనదారునికి డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి అని డ్రైవింగ్ లైసెన్స్ యొక్క ప్రాముఖ్యత తెలియజేయడానికి తానే స్వయంగా రెన్యూవల్‌కు హాజరుకావడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిటివో శ్రీనివాస్, ఎమ్‌విఐలు రామారావు, వెంకన్న, ప్రమీల, గ్రామ నాయకులు అధికారులు తదితరులు ఉన్నారు.

## నృసింహుడి హుండీ ఆదాయం రూ.47.70 లక్షలు

ధర్మపురి,ప్రభాతవార్త :



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కించగా రూ. 47,70,991 ఆదాయం సమకూరింది. జూన్ 12, 2024 నుండి సెప్టెంబర్ 25 వరకు 105 రోజులకు గాను ఇట్టి ఆదాయం సమకూరింది. అలాగే మిశ్రమ బంగారం 50 గ్రామాలు, మిశ్రమ వెండి 4 కిలోల 700 గ్రాములు సమకూరాయి. ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించిన లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ శాఖ కరీంనగర్ సహాయక కమిషనర్ సుప్రియ, దేవస్థానం ఈవో శ్రీనివాస్, అర్చకులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చీడపీడల నివారణ పట్ల రైతులకు అవగాహన

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన రైతులకు స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి అయ్యోరి అజయ్ బుధవారం చీడపీడల నివారణ పట్ల అవగాహన కల్పించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో బ్యాక్టీరియా ఆకు, ఎండు తెగులు సోకే అవకాశం ఉందని వీటి లక్షణాలను గమనిస్తుండాలని ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వీటి నివారణకు ప్లాంటో మైసిన్ 0.2 నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. వ్యవసాయ సాగు విషయంలో ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు.

## పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణ శిబిరాలు

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల మండలం రూరల్ గ్రామం ప్రాంతీయ వ్యవసాయ కళాశాల నందు ఈనెల 29వ తేది ఆదివారం రోజున పుట్టగొడుగుల పెంపకంపై రైతులకు యువతకు శిక్షణ ఇవ్వనున్నట్లు అసిస్టెంట్ ప్రొ. డాక్టర్ ఎల్లాగౌడ్ పేర్కొన్నారు. ఇవి తక్కువ వ్యవధిలో కొద్దిపాటు ఖర్చుతో పెంచవచ్చునని ఇటీవల వీటికి ఎక్కువ డిమాండ్ పెరిగిందని గుండె సంబంధిత చెడు కొలస్ట్రాల్ వ్యాధులకు మంచి ఔషధంగా పనిచేస్తున్నాయని వీటి పెంపకం లాభదాయకంగా ఉంటుందని ఆసక్తి గలవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు

మెట్‌పల్లి వార్త
ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

# జాతీయ సేవా పథకంసమాజానికి అత్యవసరం

**డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కే.వెంకయ్య**

మెట్‌పల్లి అర్బన్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :



ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో జాతీయ సేవా పథకం అత్యవసరమని, దాంతో జాతీయ సమైక్యత ఏర్పడుతుందని జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ ఛైర్మన్ కే.వేంకయ్య అన్నారు. జాతీయ సేవా పథకం దినోత్సవం సందర్భంగా మెట్‌పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం రోజున ఎన్ఎస్ఎస్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో గల చెత్తా, చెదారాన్ని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు బోధన సిబ్బంది మరియు బోధనేతర సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ఛైర్మన్ మరియు ప్రిన్సిపాల్ కే.వేంకయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల వల్ల విద్యార్థులకు సమాజం పట్ల అవగాహన కలుగుతుందని, దాంతో అన్ని ప్రాంతాలతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొనటం వల్ల జాతి సమైక్యత ఏర్పడుతుందని అన్నారు. సేవాభావం వల్ల ప్రజలలో మంచి భావం ఏర్పడుతుందన్నారు. మురికి కాల్వలను పరిశుభ్రం చేయడంతో పాటు గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించడానికి విద్య ద్వారా సేవా భావం పెరగటం వల్ల సమాజంలో మంచి గుర్తింపు పొందుతారని అన్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు అన్ని అంశాల పట్ల అవగాహన ఉండాలని, అప్పుడే సమాజాభివృద్ధి జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ ఛైర్మన్ కే.వేంకయ్య స్పష్టంగా ప్రకటించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి, చరిత్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ టి. దేవన్న మాట్లాడుతూ, ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థులకు విద్య, ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్ సదుపాయం ఉంటుందని దాంతో భవిష్యత్తులో మంచి స్థాయిలో విద్యార్థులు ఉండటానికి ఎన్ఎస్ఎస్ దోహదపడుతుందన్నారు. ఎన్ఎస్ఎస్ క్యాంపులను నిర్వహించటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని దేవన్న పేర్కొన్నారు. కళాశాల అకడమిక్ కో ఆర్డినేటర్, ఇంగ్లీష్ అసిస్టెంట్ ప్రొఫెసర్ బిల్ల రాజేందర్ మాట్లాడుతూ, ఎన్ఎస్ఎస్ నినాదం "నాట్ మీ – బట్ యూ" అని దాంతో స్నేహ భావం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కామర్స్ హెచ్ఓడి మనోజ్ కుమార్, లెక్చరర్లు గట్టయ్య, అంజయ్య, శ్రీకాంత్, సత్తయ్య తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది లక్ష్మీ నారాయణ, బాబు, శ్రీనివాస్, లింగం, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. చివరగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో పాటు విద్యార్థినీ విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బందితో కళాశాల, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి టి.దేవన్న ఎన్ఎస్ఎస్ "ప్రతిజ్ఞ" చేయించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి రిఫ్రెష్‌మెంట్‌ను ఏర్పాటు చేశారు.

# అవినీతి పై విచారణ చేపట్టండి

మెట్‌పల్లి అర్బన్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :



మెట్‌పల్లి పట్టణంలోని వెల్లుల రోడ్‌లోని మెట్‌పల్లి ఖాదీ బండార్‌లోగల సెక్టర్ లో అవినీతి జరిగింది. అని అవినీతికి కారకులైన కాంట్రాక్టర్‌పై తగు చర్యలు తీసుకోవాలని మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్‌కు బుధవారం వినతి పత్రం అందజేసిన యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్ యూత్ కాంగ్రెస్ నాయకులు కొండ్ర అరుణ్ బొడ్డ ఆనంద్ పద్రే కైలాష్ బన్నీ సన్నీ ఈశ్వర్ తదితరులు ఉన్నారు.

# మండల కేంద్రంలో బిజెపి సభ్యత్వ నమోదు

మల్లాపూర్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :

మండల కేంద్రంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం మల్లాపూర్ బిజెపి మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శ్రీ పల్లె గంగారెడ్డి గారు మరియు కోరుట్ల నియోజకవర్గం బిజెపి అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ మరియు మల్లాపూర్ మండల బిజెపి ఇన్చార్జి వడ్డేపల్లి శ్రీనివాస్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లె గంగారెడ్డిగారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ సభ్యత్వ నమోదు చేయించారు. అలాగే మండలంలోని ప్రతి బూతు అధ్యక్షులు 200లకు పైగా సభ్యత్వాలు నమోదు చేయించాలని నాయకులకు సూచించారు. అలాగే మండలంలోని ప్రతి బూత్ అధ్యక్షులు మరియు బిజెపి కార్యకర్తలు ఎక్కువ సభ్యత్వాలు చేసేందుకు ప్రతి ఒక్కరూ చొరవ చూపాలని కోరారు. కార్యక్రమం అనంతరం మండలంలోని పలు గ్రామాల్లోని బూత్ అధ్యక్షులతో వెళ్లి బిజెపి సభ్యత్వం గురించి వివరిస్తూ ప్రతి ఒక్కరు బిజెపిలో సభ్యులుగా చేరాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి



జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మి, బిజెపి సీనియర్ నాయకులు ఎల్లేటి నరేందర్ రెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి వేణు, బిజెపి మండల ఉపాధ్యక్షులు గుయ్య మల్లేష్, శక్తి కేంద్ర ఇంచార్జిలు మరియు బూత్ అధ్యక్షులు కురమ రాజారెడ్డి, రాకేష్, నర్సారెడ్డి, లచ్చన్న తదితరులు పాల్గొన్నారు

# హర్‌ఘర్ బీజేపీ నినాదంతో సభ్యత్వ నమోదు

**- జిల్లా కన్వీనర్ డాక్టర్ రఘు**

మెట్‌పల్లి అర్బన్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :



190 191 బూత్‌లో ఇంటింటా సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈ కార్యక్రమంలో సభ్యత్వ నమోదు జిల్లా కన్వీనర్ డాక్టర్ రఘు అధ్యక్షతన సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహిస్తూ మూడోసారి దేశ ప్రధానిగా ప్రధాని నరేంద్రమోడీని ఎన్నుకున్నందున దేశంలో అత్యధికంగా బిజెపి సభ్యత్వం నమోదు చేసి ప్రపంచంలోనే హిందువుగా చాటి చెప్పే విధంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరిని కోరారు. రాష్ట్రంలో అధిక సంఖ్యలో కోరుట్ల నియోజకవర్గంలో భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమంలో లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ బిజెపి సీనియర్ నాయకులు చింతల శ్రీకర్ గౌడ్ 11 వార్డ్ ఇంచార్జ్ బూత్ అధ్యక్ష దండేకి నరసయ్య బిజెపి పట్టణ కార్యకర్త సభ్యురాలు నాయకురాలు తప్పెట రజని తదితరులు పాల్గొన్నారు.

# మండల విద్యాధికారికి సన్మానం

మెట్‌పల్లి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :



మెట్‌పల్లి మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన చంద్రశేఖర్‌ను పి.ఆర్.టి.యు. మెటుపల్లి మండల శాఖ, ఎస్సి, ఎస్టి ఉపాధ్యాయులు పక్షాన వేర్వేరుగా బుధవారం పట్టణంలోని విద్యాశాఖ కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ చంద్రశేఖర్ మాటా ్డుతూ. పాఠశాలల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ఉపాధ్యాయుల కు చేదోడుగా ఉంటూ విద్యా అభివృద్ధికి సహకారం అందిస్తామని అన్నారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చిన్నయ్య, మండల అధ్యక్షులు బాలకిషన్, ప్రధాన కార్యదర్శి గంగాప్రసాద్, జిల్లా, మండల కార్యదర్శులు రాజు, రాజేందర్, నాగరాజు, ప్రవీణ్, జనార్దన్, మండలంలోని పలు హైస్కూల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొని వారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# భూముల పరిహారం పెంపుకై కలెక్టర్‌కు వినతి

మెట్‌పల్లి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :



మెట్‌పల్లి మండలంలోని మేడిపల్లి, బండలింగాపూర్, వెల్లుల్ల గ్రామాల మీదుగా జగిత్యాల వరకు వెళ్తున్న బైపాస్ రోడ్డు నిర్మాణంలో భాగంగా నష్టపోతున్న విలువైన వ్యవసాయ భూములకు పరిహారం పెంచాలని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో బాధిత రైతులు మంగళవారం రాత్రి జగిత్యాలలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతులు తమ విలువైన భూములు కోల్పోతున్నామని, ప్రభుత్వం భూములకు నష్టపరిహారంగా ప్రస్తుతం ఉన్న మార్కెట్ విలువ కంటే తక్కువ పరిహారం చెల్లించడం సరికాదని, నష్టపరిహారం పెంచి ఇవ్వాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

# పట్టణాన్ని సుందరంగా ఉంచడం ప్రతి ఒక్కరు బాధ్యత

మెట్‌పల్లి అర్బన్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :

మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ ఆదేశాలతో స్వచ్ఛత హీ సేవ 2024–25 కార్యక్రమంలో భాగంగా 22వ వార్డులో రోడ్డుపై పారేసిన కొమ్మలను స్వచ్ఛంద సేవ సంస్థ యువకులు శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లినారు. అవార్డు ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తడి చెత్త పొడి చెత్త వేరు చేసి వ్యాలని ఎక్కడైనా ఊరి బయట రోడ్లపై చెత్త వేయరాదని మున్సిపల్ ఆటోలకు అందివ్వాలని స్వచ్ఛత సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ నిజాం స్వచ్ఛంద సేవా సంస్థ యువకులు పాల్గొన్నారు.



# రుణమాఫీ అందని రైతులకు శుభవార్త

**దసరాలోగా ఖాతాల్లో నగదు జమ**

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల మండలం తెలంగాణ ప్రభుత్వం రుణమాఫీపై కీలక నిర్ణయం తీసుకోవడంపై జగిత్యాల చుట్టుపక్క రైతులు ఆనందం వ్యక్తపరుస్తున్నారు .దసరాలోపు నాలుగో విడత రుణమాఫీ పూర్తి చేయాలని తెలంగాణ ప్రభుత్వ కీలక నిర్ణయం తీసుకుంది.రైతు రుణమాఫీ అందని అర్హులైన రైతులకు తమ ఖాతాలో నిధుల జమ పూర్తి చేయాలని భావిస్తుంది.ఇందుకోసం కసరత్తు ప్రారంభించింది.వచ్చేనెల తొలి వారంలో నిధులు జమ చేస్తామని అధికారులు చెబుతున్నారు.దసరా పండుగలోపు అర్హులైన తెలంగాణ రైతులకు దాదాపు 4.25 లక్షల మందికి రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంది.ఈ మేరకు నిధుల సర్దుబాటు పైన అధికారులు దృష్టి పెట్టారు.

# అశాస్త్రీయమైన సర్దుబాటు ప్రకియను నిలుపుదల చేయాలి

## టీఆర్‌టీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాతూరి మహేందర్‌రెడ్డి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

తరగతి గదికి ఒక ఉపాధ్యాయుడు ఉండి విద్యార్థులను వారి తల్లితండ్రులను ప్రభుత్వ పాఠశాలల వైపు ఆకర్షించవలసి ఉండగా అశాస్త్రీయమైన జీఓ 25 అమలు చేయాలని పాఠశాల విద్యా సంచాలకులు జిల్లా కలెక్టర్లను ఆదేశించడాన్ని టీఆర్‌టీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాతూరి మహేందర్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. బుధవారం గంభీరావుపేట మండలం సముద్రలింగాపురం పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులుండే విధంగా 40 మంది వరకు ఇద్దరు, 60 మంది వరకు ముగ్గురు, ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుని చొప్పున కేటాయించాలన్నారు. ప్రతి ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడిని నియమించి ఉపాధ్యాయులను భోదనేతర పనుల నుండి మినహాయించాలని కోరారు. నేటి సామాజిక పరిస్థితులను పరిగణలోనికి తీసుకొని ఉన్నత పాఠశాలలో ప్రతి 25 మంది విద్యార్థులకు ఒక సెక్షన్‌గా పరిగణించి ప్రభుత్వ ఉత్తర్వులు 25ను సవరించాలని డిమాండ్ చేశారు. డీయస్సీ నియామకాలు జరగాల్సిన సమయంలో సర్ధుబాటు ఉత్తర్వులు ఇవ్వటం ఇప్పట్లో నియామకాలు చేసే ఉద్దేశ్యం లేనట్లు కనిపిస్తుందన్నారు. ఉపాధ్యాయుల సర్ధుబాటు ప్రకియ ద్వారా బదిలయిన ఎస్‌జిటి ఉపాధ్యాయులందరిని రిలీవ్ చేయాలని కోరారు.



317లో నష్టపోయిన అందరికి వారి సొంత జిల్లాలకు పంపాలని, పెండింగ్ బిల్లులు, డీఎలు మంజూరు చేసి పీఆర్‌సీ ప్రకటించి అమలు చేయాలన్నారు. సమావేశంలో రాష్ట్ర ఈసీ సభ్యులు ఉమా బాలచందర్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దుమాల రమానాథ్‌రెడ్డి, మండల శాఖ అధ్యక్షులు కోటగిరి బాల్‌రాజు, కార్యదర్శి కరికే ప్రకాష్, సీనియర్ నాయకులు శ్రీనివాస్, నరేందర్, శివలతో పాటు పాల్గొన్నారు.

# నేరాలకు పాల్పడిన వారికి జైలు శిక్ష తప్పదు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



నేరాలకు పాల్పడిన వారికి జైలు శిక్ష తప్పదని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ జిల్లాలో నేరాలకు పాల్పడిన వ్యక్తి హత్యకు కారణమైనఇద్దరికి జైలు శిక్షతో పాటు జరమాన విధించడం జరిగిందని తెలిపారు. సిరిసిల్ల ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత బుధవారం తీర్పు వెల్లడిచినట్లు ఎస్పి తెలిపారు. వివరాల ప్రకారం ముస్తాబాద్ గ్రామానికి చెందిన పండుగ రాజు అనే వ్యక్తికి తన అక్క అయిన పండుగ మరియమ్మకు అస్తుల పంపకాల గురించి గొడవలు జరుగుతుండేవి ఇట్టి క్రమంలో మరియమ్మ కూమరుడు పండుగ మల్లేశం ,రాజు ఉద్దేశ్యంతో గొడ్డలితో నరికి చంపినారు. మల్లేశం పై కేసు నమోదు రిమాండ్ తరలించడం జరిగిందని తెలిపారు. కోర్టు మానటరింగ్ ఎస్ రవీంద్రనాయుడు అధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ నవీన్, దేవేందర్,సిఎంఎస్ కానిస్టేబుల్ నరేందర్‌లు కోర్టులో 15 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ నర్సింగరావు వాదించడం జరిగిందని అన్నారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయముర్తి నేరం రుజువు కావడంతో నిందుతురాలు పండుగ మరియమ్మ పది సంవత్సరాల జైలు శిక్షతో పాటు 2500 రుపాయల జరిమాన, మరోక నిందుతుడికి పండుగ మల్లేశం జీవిత ఖైదు జైలు శిక్షతో 2500 రుపాయల జరిమానా విధించినట్లు తెలిపారు. సమాజంలో నేరం చూసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని శిక్షలతోనే సమాజంలో మార్పు వస్తుందని అన్నారు. పోలీసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ, మరియు న్యాయ నిరుపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని అన్నారు.

# నూతన చౌకధరల డీలర్ల నియామకం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలంలో ఖాళీగా ఉన్న నాల్గు చౌకధరల దుకాణాల డీలర్లను నియమిస్తు బుధవారం సిరిసిల్ల ఆర్డీఓ ఉత్తర్వులు జారి చేసినట్లు తహసీల్దార్ లగిశెట్టి భూపతి తెలిపారు. మండల పరిధిలోని లక్ష్మిపూర్ గ్రామానికి ఇస్లావత్ బానోత్ అఖిల, రాజుపేట సుద్దాల రవళిక, మండల కేంద్రంలో రెండు డీలర్ స్థానాలకు వసీం సుల్తానా, ఎగదండి సుమలతను నియమిస్తు ఆర్డీఓ ఉత్తర్వులు జారి చేసినట్లు తహసీల్దార్ పేర్కొన్నారు.

# మండల విద్యాధికారికి ఉపాధ్యాయుల సన్మానం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల విద్యాధికారి చంటి గంగారాంను ఉపాధ్యాయులు బుధవారం ఘనంగా సన్మానించారు. మండల పరిధిలోని లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు ఉపాధ్యాయులు విద్యాధికారిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాలకు చెందిన పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎంఇఓకు ఘన సన్మానం

భీమారం,ప్రభాతవార్త :



బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో నూతనంగా ఏర్పడిన భీమారం మండలానికి మంగళవారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా మండల విద్యాధికారి పోస్టును కేటాయించింది.తెలంగాణ విద్యాశాఖ అధికారికంగా ఉమ్మడి మేడిపల్లి మండలం నుండి భీమారం మండలంను వేరుచేయడంతో భీమారం మండలానికి మొట్టమొదటి మండల విద్యాధికారిగా మన్నెగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రదానోపాద్యాయులు మధుసూదన్‌రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.ఈ సందర్బంగా మన్నెగూడెం గ్రామానికి చెందిన ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం తోగిటి జగదీశ్వర్,దాసరి పరందామ్,చిలువేరి శంకర్ శాలువాతో మధుసూదన్‌ను సత్కరించి మిఠాయిలు తినిపించారు.అనంతరం జగదీశ్వర్ మాట్లాడుతూ మన్నెగూడెం గ్రామ ప్రధానోపాద్యాయులుగా నియమించబడడం చాలా సంతోషకరమని,వారు మన మండలంలో ఉన్న పాఠశాలలను ఉన్నత స్థాయిలో ఉంచాలని అలాగే ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పిల్లలకు ఉన్నతమైన విద్య అందే విధంగా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు గుర్రాల హరికృష్ణ,లక్ష్మినారాయణ,ఉపాద్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా పండిత్ దీన్ దయాళ్ జన్మదిన వేడుకలు

ధర్మపురి,ప్రభాతవార్త :

ధర్మపురి మండల కేంద్రంలో బిజెవైఎం ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాళ్ ఉపాద్యాయ జన్మదిన వేడుకల్ని బుధవారం ఘనంగా నిర్వహించారు.స్థానిక నంది విగ్రహం వద్ద దీన్ దయాళ్ ఉపాద్యాయ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పండిత్ దీన్ దయాళ్ పేద ప్రజల సంక్షేమం కోసం పరితపించేవారని,అందులో భాగంగా అంత్యోదయ సిద్దాంతాన్ని రూపొందించారని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ వారి అడుగు జాడల్లో నడుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెవైఎం,బిజెపి నాయకులు,గాజు భాస్కర్,పిల్లి శ్రీనివాస్,బండారి లక్ష్మణ్,ఆకుల శ్రీనివాస్,తిరుమందాస్,సత్యనారాయణ,స్తంభంకాడి శ్యాం గణేష్,రాజేష్, మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.






# తడి పోడి చెత్త వేరును మున్సిపల్ సిబ్బందికి అందించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



తడిపోడి చెత్త వేరు మున్సిపల్ వాహనం సిబ్బందకి అందించాలని తెలంగాణ సంస్కృతిక సారది శ్రీధర్ రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని 37వార్డు తారకరామనగర్ లో జిల్లా పౌరసంబంధాల శాఖ అధ్వర్యంలో తెలంగాణ సంస్కృతిక సారథి శ్రీదర్ రెడ్డి బృందంచే కళ ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ వాహనంకు తడి,పోడి, హనికరమైన చెత్త వేరు చేసి అందించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గృహ జ్యోతి, మహాలక్ష్మి, రైతు ఋణ మాపి, వంటి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పరిసరాలను పచ్చదనం వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీముల రామచంద్రం, మాదవి, పర్శరాములు, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియి జిల్లా కార్యదర్శి కోడం రమణ డిమాండ్ చేశారు.మున్సిపల్ కార్మికుల కనీస



వేతనం అమలు చేయాలని కలెక్టరేట్ కార్యాలయంలో సిఐటియి అధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ పట్టణాలను పరిశుభ్రంగా ఉంచడంలో కార్మికులు ఎండ వాన తేడ లేకుండా పని చేయడం జరుగుతుందని తెలిపారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. పరిష్కరం చేయని పక్షంలో ఛలో హైదరాబాద్ నిర్వహించడం జరుగుతందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎల్లారెడ్డి, గణేష్, దేవదాస్, పోచమల్లు, శంకర్, లచ్చయ్య, దేవరాజు, రాజయ్య,బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డు,పార్కు,కార్యాలయ పరిసరాల పరిశుభ్రతపై సమీక్ష

రామగిరి–ప్రభాతవార్త

కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు సింగరేణి సంస్థ వ్యాప్తంగా ఈనెల 16వ తేది నుండి అక్టోబర్ 31వ తేది వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 4.0 కార్యక్రమంలో బాగంగా రామగుండం–3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్‌రావు ఆదేశాల మేరకు ఎస్వోటుజియం జి.రఘుపతి,ఏరియా పర్యావరణ,పర్సనల్,సివిల్,అటవీ విభాగాల అధికారులతో కలిసి సెంటినరీ కాలనీలోని మార్కెట్ యార్డు,బస్ స్టేషన్,పార్క్,జీఎం కార్యాలయ పరిసరాలను సందర్శించి పరిశీలించారు. తదుపరి కార్యక్రమంలో భాగంగా గుర్తించిన ప్రదేశాలలో పరిశుభ్రత కోసం రూపొందించాల్సిన విధి విధానాలు,తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.



# విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలి

**- జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జిల్లాకు కేటాయించిన ఎస్సైలు మర్యాదపూర్వకంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌ను కలిసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జిల్లాకు కేటాయించిన ట్రైనీ ఎస్సైలకు శుభాకాంక్షలు తెలిపారు. క్రమశిక్షణకు మారుపేరు పోలీస్ డిపార్ట్మెంట్, అలాంటి శాఖలో నియమితులైన మీరందరూ క్రమశిక్షణతో మెలగాలని, విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి జిల్లాకే కాకుండా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. శిక్షణలో భాగంగా వివిధ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తూ, అన్నిరకాల డ్యూటీలను తెలుసుకోవాలని అన్నారు. డ్యూటీల గురించి మనకు తెలిసినప్పుడే సిబ్బందితో డ్యూటీ చేయించగలమని, ప్రతి డ్యూటీ గురించి తెలుసుకోవాలని అన్నారు. అన్ని శాఖలకు చెందిన అధికారులతో సత్సంబంధాలు కలిగి ఉండి శాంతి భద్రతల రక్షణలో ముందుండాలని సూచించారు.

# నూతన పరికరాలు, విభాగాల ద్వారా మరింత మెరుగైన సేవలందించాలి

**- జిల్లా ఆసుపత్రిని 150 పడకలకు విస్తరించేందుకు కృషి చేస్తున్నాం**
**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ప్రారంభించుకున్న నూతన పరికరాలు, విభాగాల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి, మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటి శస్త్ర చికిత్స విభాగం, చిన్న పిల్లల వైద్య విభాగం, డిఈఐసి, ఎసి పేయింట్ రూంలు, ఔట్ పోస్ట్, డెంటల్ విభాగంలో పరికరాలు ప్రారంభించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రిలో పోలీస్ ఔట్ పోస్ట్, కంటి శస్త్ర చికిత్స విభాగం, చిన్న పిల్లల వైద్య సదుపాయాలు, డెంటల్ పరికరాలు, మొదలగు సేవలు కొత్తగా ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. మూడు నెలలుగా జిల్లా ఆసుపత్రి, ఎంసిహెచ్ పని తీరు గణనీయంగా మెరుగైందని అన్నారు. ప్రజలకు మెరుగైన చికిత్సలు అందించే దిశగా వైద్యులను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించారని ఎమ్మెల్యే ప్రశంసించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రోగుల కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా కల్పించిన వసతులు, వైద్య సేవలను ప్రజలు మరింత విస్తృతంగా వినియోగించుకోవాలని, ఆర్థోపెడిక్, కంటి శస్త్ర చికిత్స, డెంటల్ విభాగం, చిన్న పిల్లలకు వైద్య సదుపాయాలు అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, ఆర్ఎంఓ డాక్టర్ రవీందర్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఈర్ల స్వరూప తదితరులున్నారు.

# బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను స్థాయి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌కు లేదు

**- సింగరేణి కార్మికులకు నికర లాభంలో 33శాతం చెల్లించాలి**
**- మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్**




**గోదావరిఖని, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను స్థాయి, నైతిక హక్కు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌కు లేదని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులకు నికర లాభంలో 33శాతం చెల్లిస్తామని డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క ప్రకటించి విధంగా కార్మికులకు చెల్లించాలని కెటిఆర్ మాట్లాడితే వారిపై మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చేసిన విమర్శలను ఖండిస్తున్నామని అన్నారు. తట్ట చమ్మస్‌తో కార్మికుల డ్రెస్‌తో అసెంబ్లీలోకి వెళ్లిన మక్కాన్‌సింగ్ సింగరేణి కార్మికుల పట్ల గానీ, వారి సంక్షేమం కోసం పట్టింపు లేదని అన్నారు. పదేళ్ల కెసిఆర్ పాలన సింగరేణికి స్వర్ణయుగమని, సంక్షేమంతోపాటు సింగరేణిలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకు రావడం ద్వారా సింగరేణి అద్భుతమైన ప్రగతిని సాధించిందని అన్నారు. కాంగ్రెస్ ఎన్ని కేసులు పెట్టిన బెదిరేది లేదని, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో వందలాది కేసులను ఎదుర్కొని జైలుకు వెళ్లిన చరిత్ర తమదని, సింగరేణి కార్మికులకు 33శాతం లాభాల వాటా ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పాముకుంట్ల భాస్కర్, కల్వచర్ల కృష్ణవేణి, బాదె అంజలి దేవి, గాదం విజయ, నాయకులు నడిపల్లి మురళీధర్ రావు, మెతుకు దేవరాజ్, నూతి తిరుపతి, చల్లగురుగుల మొగిలి, బొడ్డుపల్లి శ్రీనివాస్, అడప శ్రీనివాస్, జాహిద్ పాషా, పీచర శ్రీనివాస్, ఇంజపురి నవీన్, కోల సంతోష్‌గౌడ్, రాజేశం, యాసర్ల తిమోతి తదితరులున్నారు. అనంతరం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో సిఎం కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.

# విద్యార్థినులు క్రమశిక్షణతో, ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

**- వేములవాడ ఏఎస్పి శేషాద్రిని రెడ్డి**



**వేములవాడ టౌన్, ప్రభాత వార్త:** విద్యార్థినులు క్రమశిక్షణతో, ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని వేములవాడ ఏఎస్పి శేషాద్రిని రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వేములవాడ పట్టణ పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై విద్యార్థినులకు బ్లాంకెట్స్‌ను వేములవాడ ఏఎస్పి శేషాద్రిని రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వేములవాడ ఏఎస్పి శేషాద్రిని రెడ్డి మాట్లాడుతూ.... విద్యార్థి దశ నుండే ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకోని క్రమశిక్షణ, పట్టుదల ఓపికతో కష్టపడినప్పుడు విజయాలు సాధిస్తారన్నారు. విద్యార్థినీలు పాజిటివ్ ఆలోచనలతో జీవితంలో ముందుకు సాగాలని అన్నారు. ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరుచుకోని చదివి మీ తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. సమయాన్ని వృధా చేయకుండా ఏర్పరుచుకున్న లక్ష్యాలను చేరుకునే వరకు నిరంతరం శ్రమించాలని అన్నారు. ఫెల్యూర్ మీ విజయానికి తొలిమెట్టు అని, ఫెల్యూర్ రాగానే నిరాశ చెందకుండా పట్టుదలతో శ్రమించాలని అన్నారు. జిల్లాలో షీటీం సమర్థవంతంగా, మహిళ రక్షణే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. సోషల్ మీడియా ద్వారా గాని ఇబ్బందులకు గురి చేసిన, ఈవ్‌టీజింగ్ చేసిన ఎవరైనా వెంబడిస్తే వెంటనే జిల్లా షీ టీం నెంబర్ 8712656425 కి లేదా డయల్ 100 కి సమాచారం అందివ్వాలని అన్నారు. వారి వివరాలు గోప్యంగా ఉంచబడడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ వీర ప్రసాద్, కళాశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

**- రాజీ మార్గమే రాజా మార్గం - రామగుండం సిపి ఎం.శ్రీనివాస్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** ఈ నెల 28న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ సూచించారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు. రాజీమార్గం రాజామార్గమని, కక్ష కారుణ్యాలతో ఏమీ సాధించలేమని, రాజీ పడితే ఇద్దరూ గెలిచినట్లేనని సూచించారు. పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్లు, పోలీస్ సిబ్బంది రాజీ పద్ద దగిన కేసులను గుర్తించి ఇరు వర్గాల వారిని పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించి, రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# ఉద్యమకారుల సంక్షేమానికి కృషి చేయండి

**- పెద్దపల్లి ఎంపీని కలిసిన కోరిన జిల్లా ఉద్యమకారులు**
**- ఉద్యమకారుల చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎంపీ**




**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ఉద్యమకారుల సంక్షేమానికి కృషి చేయాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణను పెద్దపల్లి పట్టణంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్, జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య ఆధ్వర్యంలో జిల్లా ఉద్యమకారులు కలిసి కోరారు. ముందుగా బుధవారం ఎంపిని వారు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. జిల్లా ఉద్యమకారుల చరిత్ర పుస్తకాన్ని అందించారు. ఈ నెల 27న హైదరాబాద్ హరిహర కళాభవన్‌లో జరిగే ఉద్యమకారుల ఘన సన్మానానికి రావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమకారుల సంక్షేమానికిప్రభుత్వం కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పించాలని కోరినట్లు, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, తెలంగాణ ఉద్యమకారు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరినట్లు ఆయన తెలిపారు. దీనికి ఎంపీ సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కంకటి శ్రీనివాస్, డాక్టర్ మంద భాస్కర్ యాదవ్, కుమ్మరి యాదవ్, నూనేటి సంతోష్, రౌతు సందీప్, సమ సదయ్య, కందుల సదాశివ్, జనగామ రవి, పాలకాని కనకయ్య యాదవ్, కాల్వల రవీందర్ తదితరులున్నారు.

# అంతర్జాతీయ క్రికెట్ పోటీలకు మండల యువకుడు

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :** కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఎద్దులాపూర్ గ్రామానికి చెందిన బొల్లసాహితి కుమార్ ఎంపికయ్యాడు. హైదరాబాదులో డిగ్రీ చదువుతూ క్రికెట్ ఆటల్లో రాణిస్తున్నాడు. గతంలో వివిధ రాష్ట్రాల్లో జరిగిన క్రికెట్ పోటీల్లో సాహిత్ కుమార్ ప్రతిభ కనబరిచాడు కాగా సాహిత్ కుమార్ ప్రతిభను గుర్తించిన ఎంఎస్‌సి క్రికెట్ అకాడమీ హైదరాబాద్ వారు అండర్ 19 విభాగంలో శ్రీలంకలోని కొలంబోలో జరగనున్న ఇంటర్నేషనల్ క్రికెట్ పోటీలను ఎంపిక చేసింది. అక్టోబర్లో 20 నుంచి 29 వరకు జరగనున్న క్రికెట్ పోటీల్లో సాహిత్ కుమార్ పాల్గొననున్నారు. దాతలు ముందుకు వచ్చి గ్రామీణ ప్రాంత క్రీడాకారునికి తోచిన ఆర్థిక సాయం అందించాలని కోరుతున్నారు. సెల్ నెంబర్ 9959576136.



# చట్టసభలో నిరుద్యోగుల సమస్యలపై పోరాడుతా

## వాకర్స్‌తో అల్ఫోర్స్ అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి

**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :**



గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఉద్యోగులు, నిరుద్యోగులు, ప్రైవేట్ఉపాధ్యాయుల సమస్యల సాధనకు చట్టసభలో వారి పక్షాన పోరాటం చేస్తానని కరీంనగర్ ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్ సంస్థల అధినేత డా॥ వి. నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ, కేడీఆర్ ఎకటారి దేవేందర్ రావు పార్కు)లో వాకర్స్ ను కలిసి రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపాలని కోరారు. అనంతరం ఎల్ఐసి ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగం రాక, జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు లేక నిరుద్యోగులు ప్రభుత్వంపై నమ్మకం కోల్పోయారని అన్నారు. ఉద్యోగాల ఖాళీల భర్తికి, డిఏ, ఇంక్రిమెంట్ల సాధనకు, ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేసే వారికి ఆరోగ్య కార్డులు, ఫీజు రియంబర్స్ మెంట్ సకాలంలో అందించేలా కృషి చేస్తానన్నారు. నూతన విద్యా పాలసీ తీసుకొస్తామని ప్రభుత్వం ప్రకటించిందని దీని వల్ల ఇంటర్, పదో తరగతి బోర్డులు ఉంటాయా? లేదా? అనే సందేహాలు కలుగుతున్నాయని అన్నారు. దీనిపై ప్రభుత్వంతో చర్చించేందుకు, సమస్యల పరిష్కారానికి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీగా గెలిచాక సేవకుడిగా ఉంటానని, తన వేతనాన్ని పేదల విద్యాభ్యాసం, నిరుద్యోగ సంక్షేమనిధి ఏర్పాటు చేసి కేటాయిస్తానని తెలిపారు. ప్రస్తుతం పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో పీవీఎన్ఆర్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ హనుమండ్ల రఘుపతి రెడ్డి, జనరల్ సెక్రెటరీ కొండ రవీందర్, వైస్ ప్రెసిడెంట్లు కర్ర సత్యనారాయణరెడ్డి, శ్రీధర్ రెడ్డి, పాలోజు రవీందర్, గౌరవ సలహాదారులు పిట్టల నర్సయ్య, చక్రధరస్వామి, శ్యాంసుందర్ రెడ్డి, బుస్సా శ్రీనివాస్, చంద్రశేఖర్ రెడ్డి, అనిల్, విజయ్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**చందుర్తి, ప్రభాతవార్త.**

అభివృద్ధి కోసం అహర్నిషలు కృషి చేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలం మల్యాల గ్రామంలో నూతనం ట్రాన్స్ ఫ్మార్‌ను సెస్ చైర్మన్ చిక్కాల రామారావుతో కలిసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు. అనంతరం మల్యాల గ్రామంలోని వ్యవసాయ మార్కెట్ కల్లంను ప్రభుత్వ విప్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్యాల గ్రామంతో తనకు విడదీయారని అనుబంధం ఉందని అన్నారు. గతంలో మల్యాల గ్రామంలో కార్పస్ ఫండ్ కట్టకుండా వాటర్ ట్యాంక్ నిర్మించామని గుర్తు చేశారు. సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తూ ముందుకు పోతున్నామని అన్నారు. గతంలో జడ్పిటిసిగా ఉన్న సమయంలో అనేక నిధులతో మన ప్రాంతంలో అనేక నిధులు వెచ్చించానని అన్నారు. మల్యాల గ్రామంలో బ్యాంక్ ఏర్పాటు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మల్యాల గ్రామంలో రైతులకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి మల్యాల గ్రామంలో సభ పెట్టి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు 1731 కోట్ల నిధులు కేటాయించినట్లు



పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రజా ప్రభుత్వంలో అసెంబ్లీలో అచ్చైన పుస్తకాల్లో రాష్ట్రంలోని 9 ప్రధాన ప్రాజెక్టులలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టను చేర్చి దానికి మొన్నటి బడ్జెట్ 325 కోట్లు కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. చందుర్తి మండలంతోపాటు నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు, సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, నాయకులు పులి సత్యం, దొంగరి భూమయ్య, మల్లారపు రాజయ్య, ప్రసాద్, ధర్మపురి శ్రీనివాస్, బత్తుల కమలాకర్, సెస్ ఏఈ మహేష్ తదితరులున్నారు.

## దీన్ దయాల్ జీ ఆశయాలు ముందుకు తీసుకెళ్ళాలి

### -- బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



బిజెపి ఆవిర్భావ స్ఫూర్తి ప్రధాత పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆశయాలను ముందుకు తీసుకెళ్ళాలని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి బిజెపి కార్యకర్తలకు పిలుపు నిచ్చాడు. బుధవారం దీన్ దయాల్ ఉపాధ్యాయ జన్మదినాన్ని పురస్కరించుకోని జమ్మికుంట పట్టణంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా స్మరించుకున్నారు. అనంతరం పట్టణంలోని 39వ బూతులలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్, జిల్లా కార్యదర్శి చెన్నమాధవని నరసింహా రాజు, అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్, పల్లపు రవి, మోతే స్వామి, అప్పం మధు యాదవ్, ఇటికల స్వరూప, ఎదలపురం అశోక్, తూడి రవిచంద్ర రెడ్డి, మోడెం రాజు, బూరుగుపల్లి రామ్, గర్రెపల్లి నిరూప రాణి, రాచపల్లి ప్రశాంత్, సుధాకర్, రవీందర్, మహేందర్, ప్రవీణ్, అన్నమయ్య, స్వరూప, అఖిల్, అర్జున్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పండిత్ దీన్ దయాల్ 108వ జయంతి

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



రామగుండం కార్పొరేషన్ 42వ డివిజన్ 125వ పోలింగ్ బూత్‌లో లక్ష్మినారాయణ స్వామి దేవాలయం వద్ద పోలింగ్ బూత్ అధ్యక్షులు నితిన్ కుమార్ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ 108 జయంతి వేడుకలను నిర్వహించారు. బిజెపి జిల్లా సభ్యత్వ ప్రముఖ్ క్యాతం వెంకట రమణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేరుగు హన్మంత్ గౌడ్ హాజరై పండిత్ దీన్ దయాల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కోడూరి రమేష్, నితిన్, అందె రాజ్‌కుమార్, గంధం అజయ్ కుమార్, శివరతణ్ ఇనాని, లక్ష్మికాంత్ రాటి, హేమంత్ ఇనాని తదితరులున్నారు.

## డయల్ యువర్ జిఎం

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

సింగరేణి ఆర్జీ 1లో పని చేస్తున్న ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు సంబంధించి సమస్యల పరిష్కారం కోసం డయల్ యువర్ జిఎం కార్యక్రమాన్ని రేపు సాయంత్రం 4గంటల నుంచి 5గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని ఆర్జీ 1 జిఎం డి.లలిత్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణిలో పని చేస్తున్న ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు తమ అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం ఫోన్ నెంబర్ 08728-244112కు ఫోన్ చేసి సమస్యలను తెలియజేయాలని సూచించారు.

# కరీంనగర్ వార్త

## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

### -పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**



పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యతని పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి అన్నారు. పెద్దపల్లిలోని ప్రగతి నగర్ ప్రభుత్వ జూనియర్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినీలకు మున్సిపల్ వారి ఆధ్వర్యంలో వ్యాస రచన పోటీలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇండ్లలో తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందజేసేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, కవర్లను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా జమా చేసి మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని అన్నారు. చదువుల పట్ల శ్రద్ధ వహించి, భవిష్యత్ ఉన్నతంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, జూనియర్ అసిస్టెంట్లు సురేందర్, రమాకాంత్, ప్రభుత్వ బాలికల పాఠశాల సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ హిమ బింధు అన్నారు. జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వెంకటేశ్వరపల్లి గ్రామంలో డాక్టర్ హిమబింధు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 67 మంది గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 3 మంది జ్వరం ఉన్న వారికి ఆర్‌డిటి కిట్స్ ద్వారా డెంగీ, మలేరియా పరీక్షలు నిర్వహించారు. అదే విధంగా వెంకటేశ్వరపల్లి, సైదాబాద్ గ్రామంలో స్వచ్ఛధనం పచ్చదనం, స్వచ్ఛత హి కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేశారు. సైదాబాద్ గ్రామంలో 52 మంది గ్రామస్థులకి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఇద్దరు జ్వర పీడితులకి రక్తనమూనాలను సేకరించి వ్యాధీ నిర్ధారణ పరీక్షల కొరకు ల్యాబ్ కి పంపించారు. ఈ వైద్య శిబిరంలో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్‌వైజర్ రత్నకుమారి, సదానందం, ఏఎన్ఎం లు రజిత, హైమావతి, పంచాయతీ కార్యదర్శి రంజీత్ కుమార్, ఆశా కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్‌యు పోస్టర్ ఆవిష్కరణ

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:**

అక్టోబర్ 24 వ తేదిన జరిగే పిడిఎస్‌యు అర్థ శతాబ్ధ సభ పోస్టర్ ను బుధవారం హుజురాబాద్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కూతాటి రాణా ప్రతాప్ మాట్లాడుతూ.... 50 సంవత్సరాలుగా విద్యార్థుల పక్షాన పిడిఎస్‌యు నిలబడి విద్యార్థుల విద్యా హక్కుల కోసం విరోచితంగా పోరాడిందని అన్నారు. ఉస్మానియా విద్యార్థులు కామ్రేడ్ జార్జిరెడ్డి నాయకత్వంలో పిడిఎస్‌యు ను ఏర్పరిచారని అన్నారు. దేశానికి అధికారి మార్పిడి జరిగే 75 సంవత్సరాలు కావస్తున్న ఇంత వరకు పేద వారికి విద్య, వైద్యం ఉపాధి కోసం లేదని అన్ని రంగాలలో అసమానతలు పెరుగుతున్నాయని అన్నారు. సంస్థ ఆవిర్భవించి 50 ఏళ్ళు నిండిన సందర్భంగా 2024 అక్టోబర్ 24న ఉస్మానియా యూనివర్సిటి ఠాగూర్ ఆడిటోరియంలో పిడిఎస్‌యు అర్థ శతాబ్ధ ఉత్సవ సభను జరుగుతున్నది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కెంసారపు రవితేజ, జిల్లా నాయకులు కొయ్యడ బాబు, ఎండి. అస్లాం, రాకేష్, శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

బోయినిపల్లి, ప్రభాత వార్త:
సర్పంచుల పెండింగ్ బిల్లుల పై తాజా, మాజీ సర్పంచులు జిల్లా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా జేఏసీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి అక్కనపల్లి కరుణాకర్, దుమ్ము అంజయ్యలు మాట్లాడుతూ... మాజీ సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, అప్పులు తీసుకొచ్చి గ్రామాలను అభివృద్ధి చేశామని, కానీ నేటికి రెండు సంవత్సరాలు గడుస్తున్నా అభివృద్ధి చేసిన పనుల బిల్లులు రాకపోవడంతో సర్పంచులు మిత్తీలు కట్టలేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడిందని, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి దాదాపుగా 10నెలలు గడుస్తున్నా సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులపై స్పందించకపోవడం చాలా బాధాకరమని, సర్పంచులకు రావాల్సిన బిల్లులు విడుదల చేసేంత వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవడం జరిగింది. అందులో భాగంగానే జిల్లా జేఏసీ కమిటీ తీసుకున్న నిర్ణయం మేరకు అక్టోబర్ 17న సర్పంచులకు



రావాల్సిన బిల్లులను విడుదల చేయకపోతే 18వ తేది నుండి సిరిసిల్ల జిల్లా కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు గణప శివ జ్యోతి, కోశాధికారి వెన్నెమనేని వంశీకృష్ణ, కార్యదర్శులు చల్ల నారాయణ, సంయుక్త కార్యదర్శులు కోలా నర్సయ్య, జిల్లా సర్పంచులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలు అమలు చేయకపోతే.. బొంద పెడుతాం..

### మాయమాటలతో అధికారం చేజిక్కించుకున్నారు..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అచారణకు అమోదయోగ్యం కానీ మాయమాటలతో హామీలు గుప్పించి.. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిళ్లని, ఆరు గ్యారెంటీలు ఎక్కడ అమలైన దాఖలాలు లేవని, ఆరు గ్యారెంటీలు అమలు చేయకపోతే.. ప్రజల చేత ప్రభుత్వాన్ని బొంద పెడుతామని హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. బుధవారం హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల పరిధిలో సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన అనంతరం వీణవంకలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో 10మాసాల ప్రభుత్వ పాలన దక్షితపై ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తూర్పారా పట్టారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలను అరచేతిలో చూపెట్టి.. ఆరు మాసాలు గడవకముందే గాలికి వదిలేసారని కౌశిక్‌రెడ్డి తీవ్రంగా దుయ్యబట్టారు. రైతుల రుణమాఫీ, రైతు భరోసా, రైతుబీమా,

ఉచిత విద్యుత్ వంటి కీలక అంశాలలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు. మాయమాటలతో అధికారం

దక్కించుకున్న ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి పెరిగి పోయిందని హామీలు అమలు లేకుండా ప్రభుత్వం ముందుకు సాగాలనుకుంటే.. అర్థం చేసుకోవాలి.. హామీలు బందు చేస్తే.. ప్రజల చేతిలో ప్రభుత్వాన్ని బొంద పెట్టకతప్పదని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో రైతుల రుణమాఫీ కేవలం 40శాతం మాత్రమే అమలు జరిగిందని, ఇంక 60శాతం అమలు జరగవల్సి ఉందని, ఇది నమ్మిన రైతులు మోసపోయామని, తలలు పట్టుకుంటున్నారన్నారు. రైతు భరోసా కింద ఎకరానికి 15వేల రూపాయలు ఇస్తానన్న ప్రభుత్వం ఇప్పటి వరకు ఖరీఫ్ పంటలు చేతికి వస్తున్న రూపాయి బిల్ల కూడా రైతులకు అందలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ కోతలు అమలు చేస్తున్నారని, కేసీఆర్ హయాంలో 24గంటల ఉచిత విద్యుత్ అందించిన విషయాన్ని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి గుర్తు చేసారు. రాష్ట్రంలో మహిళా సంక్షేమం కోసం



గృహలక్ష్మి పథకం, కళ్యాణలక్ష్మి వంటి హామీలు పత్రికల్లో మాత్రమే మిగిలిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు.

హుజురాబాద్ నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టుగా దళితుల ఆర్థిక అభివృద్ధి కోసం తీసుకున్న సంక్షేమ పథకాన్ని దళితబంధు పథకం రెండోవ విడుత నిధులు విడుదల చేయడంలోను కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసి తీరే వరకు చట్టసభల్లోనే కాకుండా ప్రజల మధ్యలోను పోరాడుతానని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఘాటుగా హెచ్చరించారు. రాష్ట్రంలో ప్రజల హక్కుల కోసం పోరాటం మొదలైందని, గడప గడపకు పోరాటం తీసుకెళ్లి ప్రజల సమస్యలను పరిష్కరించే వరకు తాను వెనక్కు తగ్గనని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ప్రకటించారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ ఎంపిపిలు ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, ఇరుమల్ల రాణీ సురేందర్‌రెడ్డి, మాజీ

జెడ్పిటిసి మాడ వనమాల సహదేవరెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు విజయ్‌భాస్కర్‌రెడ్డి, ఎడవెల్లి కొండాల్‌రెడ్డి, హుజురాబాద్ మండల పార్టీ అధ్యక్షులు సంగం అయిలయ్య, మాజీ జెడ్పిటిసి పడిదం బక్కారెడ్డిలతో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలి

### జిల్లా సిఐటియు డిమాండ్

బోయినిపల్లి, ప్రభాత వార్త:
గత కొన్ని సంవత్సరాల నుంచి హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డ్ ఏర్పాటు చేయాలని, అలాగే 50 సంవత్సరాలు పై బడిన కార్మికులకు 5000 రూపాయలు పెన్షన్ అందించాలని జిల్లా సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. బోయినిపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో బుధవారం హమాలీ కార్మికుల ఆధ్వర్యంలో పత్రిక సమావేశం సందర్భంగా వారు మాట్లాడుతూ.... హమాలీ కార్మికులకు ఆరోగ్య భద్రత హెల్త్ కార్డులను అందించాలని, హమాలీ కార్మికుల పిల్లలకు ప్రత్యేకంగా చూసి వారికి స్కాలర్ షిప్ లు అందించాలని, ఇల్లు లేని చాలా మంది పేదలను గుర్తించి డబుల్ బెడ్ రూమ్ కట్టించాలని, వారికి ఏదైనా సంఘటన జరిగినప్పుడు 5 లక్షలకు మించకుండా ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్లతో ఎన్నో పోరాటాలు చేసినప్పటికి ఆ ప్రభుత్వం పూర్తిగా కార్మికుల విషయంలో విఫలమైన సందర్భంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల బతుకులు మారుస్తుందని చెప్పి కోటి ఆశలతో ఎదురుచూసినా కూడా నిరాశ నిస్పృహ ఎదురైతే తప్ప మరి ప్రభుత్వం వచ్చి దాదాపు పది నెలలు అవుతున్నా కూడా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం హమాలీ కార్మికుల విషయంలో మెతక వైఖరి అవలంభిస్తున్న సందర్భంలో ఇప్పటికైనా ఈ ప్రభుత్వం హమాలీ కార్మికులను గుర్తించి వారి డిమాండ్ల సాధన కై చర్యలు తీసుకోని నేరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు కమిటి సభ్యుడు గురిజాల శ్రీధర్, నీలోజిపల్లి గ్రామ హమాలీ సంఘం అధ్యక్షులు సింగిరెడ్డి శంకర్, అనుముల రవి, ఎర్ర నాగరాజు, కార్మికులు ఆవుల రాములు, కదుదుల రవి, అనుముల అంజయ్య, గుడేటి వెంకట్ రెడ్డి, అనుముల లింగయ్య, ఆవుల మల్లయ్య, కొనుకటి రవీందర్, కొనుకాటి నాగరాజు, పెంతల యాదిరెడ్డి, పెంతల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త

### సాన్వీ ఏజెన్సీ నోటిఫికేషన్ ను రద్దు చేయాలి

బోయినిపల్లి, ప్రభాత వార్త:




బోయినిపల్లి మండలం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్‌పి కా ర్యాలయంలో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగాలను భర్తీ చేసే ందుకు సాన్వీ ఏజెన్సీ నోటి ఫికేషన్ ను ఈనెల 23 న విడుదల చేస్తూ 24 వరకు మాత్రమే సమయం ఇస్తూ ఉద్యో గాలు ప్రకటన చేయడం విడ్డూరంగా ఉందని, ఏ ప్రాతిపదికన సాన్వీ ఏజెన్సీ నియ ామిం చబడ్డారని, సరైన అవగాహన లేకుండా కేవలం 24 గంటల్లోనే ఉద్యోగ దరఖాస్తులు స్వీకరించి అడ్డదారిలో ఉద్యోగాల భర్తీ చేయాలని చూస్తున్నారని, తక్షణమే జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్‌పి స్పందించి ఈ నోటిఫికేషన్ ను నిలిపివేయాలని జిల్లాలోని పలువురు నిరుద్యోగ యువత కోరుతున్నారు

## సద్దుల బతుకమ్మ, దసరా పండుగ తేదిల ఖరారు

మల్యాల, ప్రభాత వార్త:
మల్యాలలో రాబోయే సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాల నిర్వహణకు గ్రామ పురోహితులు, గ్రామ పెద్దలు కలిసి బుధవారం స్థానిక గ్రామపంచాయతీలో సమావేశమై తేదిలను ఖరారు చేశారు. ఈ మేరకు అక్టోబర్ 10న సద్దుల బతుకమ్మ, 12న విజయదశమి పండుగ జరుపుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. 12న జమ్మి, ఆయుధ పూజ కూడా నిర్వహించాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. ఈ మేరకు పురోహితులు నిర్ణయించిన పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఈవో సంగెం శ్రీకాంత్, పద్మశాలి సంఘం అధ్యక్షులు గోవర్ధన్ తో పాటు పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వీధి లైట్ల మరమ్మత్తులు కోరుతూ ఎంపిడివో బాబుకు వినతి పత్రం

కమలాపూర్, ప్రభాత వార్త:
హుజురాబాద్ – పరకాల హైవే పై ఉన్న వీధి లైట్లను తక్షణమే మరమ్మత్తులు చేయాలని కమలాపూర్ మండల కేంద్రంలోని 16వ వార్డు వాసులు మల్టీ పర్పస్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ (ఎంపిడివో) గుండె బాబుకు వినతి పత్రం అందించారు. సబ్ స్టేషన్, వ్యవసాయ మార్కెట్ మధ్య ఉన్న ఈ ప్రాంతంలో కొన్ని నెలలుగా వీధిలైట్లు పనిచేయకపోవడంతో అంధకారం అలుముకుందన్నారు. వీధి లైట్లు లేకపోవడం వలన ఇటీవల జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరు ప్రాణాలు కోల్పోగా ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారని అన్నారు. రాత్రివేళల్లో చీకటిగా ఉండడం వలన దృశ్యమానత సరిగా లేకపోవడం వల్ల తరుచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఆ కాలనీవాసులు భయభ్రాంతులకు గురవుతున్నారని, ప్రజలకు భద్రత కల్పించేందుకు, ప్రమాదాలను నివారించేందుకు వీధి లైట్లను వెంటనే మరమ్మత్తులు చేయాలని కోరుతూ ఎంపిడివో గుండె బాబుకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో శనిగరపు రమేష్, మాట్ల రాజేష్, పుల్ల సుభాష్, శనిగరపు సురేందర్, పుల్ల సునీల్, ఉస్కుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సాధికారత లక్ష్యంగా పని చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

మహిళా సాధికారత లక్ష్యంగా పని చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. నగర పాలక సంస్థ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ఆకాంక్షిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యధిక నిధులు కేటాయించి అనేక ప్రోత్సాహకారాలు ప్రవేశ పెడుతున్నారని అన్నారు. అందులో భాగంగా ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ల ఏర్పాటుకు ప్రభుత్వం సహకరించడం జరుగుతుందని అన్నారు. క్యాంటీన్ ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన ఇందిరా మహిళా శక్తి విజయా రాణి క్యాంటీన్ నిర్వహకులు పదిహేడవ డివిజన్‌కు చెందిన సంతోషి మాత స్లమ్ లెవెల్ ఫెడరేషన్ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మహాంకాళి స్వామి, బొంతల రాజేష్, నాయకులు పాతపల్లి ఎల్లయ్య, పెద్దెల్లి ప్రకాష్, నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రాజలింగు, ఇఇ రామన్, డిఇలు జమీల్, హన్మంతు నాయక్,ర ఆర్ఐ శంకర్ రావు, మెప్మా టిఎంసి ఊర్మిళ, సిఓలు శ్వేత, స్వరూప, స్వప్న, సిఎల్ఆర్ పి.కవిత తదితరులున్నారు.



# వాస్తవ లాభాల్లో 33శాతం వాటా కార్మికులకు అందించాలి

**- గెలిచిన సంఘాలు ప్రభుత్వానికి వత్తాసు పలకడం సిగ్గు చేటు**

**- టిబిజికెఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి సంస్థ గడించిన వాస్తవ లాభాల్లో కార్మికులకు 33శాతం వాటా అందించాలని టిబిజికెఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి డిమాండ్ చేశారు. లాభాల వాటా చెల్లింపుపై టిబిజికెఎస్ ఆధ్వర్యంలో బుధవారం ఆర్జీ 2 జిఎం కార్యాలయం ముందు నిరసన తెలిపారు. అనంతరం అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023-24లో రికార్డ స్థాయి బొగ్గు ఉత్పత్తి సాధించినందున వార్షిక నికర లాభాలు 4701 కోట్ల రూపాయలు సాధించినట్లు ముఖ్యమంత్రి, సింగరేణి యాజమాన్యం ప్రకటించిందని, లాభాల వాటాగా కార్మికులకు 33శాతం వాటా ఇస్తున్నట్లు చేసిన ప్రకటనపై సర్వత్ర హర్షం వ్యక్తం అయించిందని, రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రకటన ప్రకారం కార్మికులకు 1550 కోట్ల రూపాయలను పంపిణీ చేయాల్సి ఉందని, కానీ నికర లాభాలపై వాటాగా కార్మికులకు 796 కోట్ల రూపాయలు మాత్రమే పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశించడం కార్మికులను మోసం చేయడమేనని అన్నారు. వాస్తవానికి యావరేజ్‌గా ఒక్కో కార్మికునికి 4లక్షల రూపాయలు రావాల్సి ఉండగా, ప్రభుత్వ అంకెల గారడీతో కార్మికులకు 1.90లక్షల రూపాయల వరకు వస్తుందని అన్నారు. ఇప్పటికైనా 796 కోట్లకు బదులు 1550 కోట్ల రూపాయలను లాభాలుగా కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి, ప్రభాకర్ రెడ్డి, చంద్రయ్య, ముసుకుల అనిల్ రెడ్డి, సురేందర్, అబ్బు శ్రీనివాస్ రెడ్డి, మామిడి తిరుపతి, రవితేజ, దాసరి శ్రీనివాస్, గని, వెంకటేష్, శశాంక్, లింగారెడ్డి, కొమురయ్య, నరేందర్, మహేందర్, రమేష్, నరేష్ తదితరులున్నారు.

# న్యాయంగా రావాల్సిన లాభాలను పంచాలి

**- టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామ్మూర్తి**

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి కార్మికులకు రావాల్సిన లాభాలను న్యాయంగా పంచాలని టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామ్మూర్తి డిమాండ్ చేశారు. బుధవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లాభాలను న్యాయంగా పంపిణీ చేయాలని కోరడమే ప్రభుత్వ సంఘాల దృష్టిలో నేరంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. లాభాల విషయంలో పోరాడుతున్న టిబిజికెస్ నాయకుల అంతు చూస్తామని బెదిరించడం తగదని అన్నారు. బెదిరింపులకు భయపడేది లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా నికర లాభాలపై 33శాతం వాటాగా 1551 కోట్ల రూపాయలను కార్మికులకు పంచాలని



డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు చల్ల రవీందర్ రెడ్డి, పోలాడి శ్రీనివాస రావు, వాసర్ల జోసెఫ్, నూతి రాజ్‌కుమార్, పులిపాక శంకర్, మహిపతి రావు, అడ్డగట్ల గోపి తదితరులున్నారు.

# పారిశుద్ధ్య సిబ్బందికి అవగాహన

గోదావరిఖని, ప్రభాతవార్త.



స్వచ్ఛతా హీ సేవా 2024 కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత రక్షణ పరికరాలను ఉపయోగించుకోవడంపై రామగుండం నగర పాలక సంస్థ పారిశుద్ధ్య సిబ్బందికి నగర పాలక సంస్థ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుధవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రాజలింగు, కామ్ ఫౌండేషన్ ప్రతినిధి చిన్ని కృష్ణ, సానిటరీ ఇన్‌స్పెక్టర్ సునీల్, హెల్త్ అసిస్టెంట్ సునీల్ రాథోడ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధూకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, నగర పాలక సంస్థ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# వరి పంట పరిశీలన

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



మండలంలోని పెగడపల్లి గ్రామంలోని పొలాలు వరి పంటను వ్యవసాయ అధికారి నాగార్జున బుధవారం పరిశీలించారు. రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వరికి అకు ఎండు తెగులు(బాక్టీరియా లీఫ్ బ్లైట్ బిఎల్‌బి) గమనించామని తెగులుకు ఒక ఎకరానికి 100 గ్రాములు ప్లాంటో మైసిన్ లేదా స్ట్రెప్టో మైసీన్ పిచాకారి చేయాలి,పాము పొడ తెగులు కు ఎకరానికి 400 ఎంఎల్ హెక్సా కెనజోల్ పిచికారి గాని ఒకవేళ తెగులు అధిక మోతాదులో ఉంటే ఎకరానికి 1000 ఎంఎల్ హెక్సా కెనజోల్ ఇసుకలో కలిపి చల్లాలి లేదా కాసుగమైసిన్ పిచికారి చేయాలి,నల్లి నివారణకు పెన్ పైరోక్సి మేట్ ఎకరానికి 350 ఎంఎల్ పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి వార్త



పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

# 27న జరిగే సన్మాన సభను విజయవంతం చేయండి

**- ఉద్యమకారుల పోస్టర్ ఆవిష్కరణ**

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో తహశీల్దార్ బి. యాకన్న కు పెద్దపల్లి జిల్లా ఉద్యమకారుల పుస్తకాన్ని అందించిన ఉద్యమకారుడు అనంతరం ఉద్యమకారులతో కలిసి పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర కన్వీనర్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ... ఈనెల 27న హైదరాబాద్ హరిహర కళాభవన్‌లో తెలంగాణ ఉద్యమకారులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని, అదే విధంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం గల్లీ నుండి ఢిల్లీ దాక తొలి, మలిదశ ఉద్యమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులు అందరికి ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీ 250 గజాల ఇంటి స్థలాన్ని అందరికి వర్తింపజేయాలని, కేవలం ఎఫ్ఐఆర్ ఉన్న వాళ్లకి కాకుండా ఉద్యమాన్ని ఉవ్వెత్తిన లేపి నష్టపోయిన ఉద్యమకారులను కూడా గుర్తించి న్యాయం చేయాలని కోరారు. ఏఐసిసి అగ్ర నాయకురాలు తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ మేనిఫెస్టోలో ఉద్యమకారుల గురించి ఆలోచించి వారికి భూమి, పెన్షన్ ఇస్తామని చెప్పడం హర్షణీయమని చెప్పారు. ఉద్యమకారులను గుర్తించడానికి ప్రభుత్వం ఒక కమిటి వేసి ప్రభుత్వం నుండి గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. అలాగే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం, సిఎం రేవంత్ రెడ్డి మీదనే ఉద్యమకారులు అందరూ ఆశలు పెట్టుకున్నారని, వెంటనే ప్రభుత్వం ఉద్యమకారుల గురించి ఆలోచించి వారికి న్యాయం చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి కందుల సదాశివు, సింగిల్ విండో డైరెక్టర్ గుగులోతు పర్శానాయక్, తీర్థాల కుమారస్వామి, నల్ల లక్ష్మారెడ్డి, పల్కల కరుణాకర్ రెడ్డి, పల్కల దయాకర్ రెడ్డి, సదయ్య, తోట రాజ కొమురయ్య, కర్ర శివారెడ్డి, జక్కుల మల్లయ్య, గట్టు సమ్మయ్య, వంగ రాయమల్లు, బూరుపల్లి పుల్లారెడ్డి, రాచర్ల కుమార్, అమ్ముల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ భారతిలో మండల స్థాయి కళోత్సవాలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఎన్టీపీసీ ఏరియాలోని విశ్వ భారతి విద్యాలయంలో మండల స్థాయి కళోత్సవాలు బుధవారం జరిగాయి. ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి జి.చంద్రయ్య హాజరై ప్రారంభించారు. మండల స్థాయిలో గెలుపొందిన వారు జిల్లా స్థాయికి ఎంపికవుతారని చెప్పారు. వోకల్ మ్యూజిక్, ఇన్స్ట్రుమెంట్ మ్యూజిక్, డ్యాన్స్, మైమ్, డ్రాయింగ్, స్టోరీటెల్లింగ్ అంశాలలో ఈ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్గనైజర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గడ్డం జగదీశ్వర్, రామగుండం ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రాంపల్లి శ్రీనివాస్, విశ్వ భారతి విద్యా సంస్థల కరస్పాండెంట బందారపు యాదగిరి, శ్రీనివాస్, తిరుపతి పాల్గొన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల గోదావరిఖని, రామగుండం ఉన్న పాఠశాల, సోషల్ వెల్ఫేర్ రామగుండం, దుర్గయ్యపల్లి, నవోదయ, సెయింట్ జోసెఫ్, విశ్వ భారతి విద్యాలయాల విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. డ్రాయింట్ పోటీల్లో పూనమ్, శ్రీసాయి సహాని, రాహుల్, ప్రవళిక, గాయత్రి, శ్రీ విద్య, లక్ష్మి ప్రసన్నలు గెలుపొందారు.



# సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి

– ఎస్సై గొల్లపల్లి అనూష



**చొప్పదండి ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని ఎస్సై గొల్లపల్లి అనూష అన్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ క్రైమ్, డ్రగ్స్ పైఅవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి కొందరు సైబర్ నేరాలకు పాల్పడు తున్నారని అలాంటి వాటి పట్ల విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న లింకులను క్లిక్ చేయవద్దని విద్యార్థులకు సూచించారు. డ్రగ్స్ వాడడం, చట్టరీత్యా నేరమని చట్టం వారిని శిక్షిస్తుందని అన్నారు. డ్రగ్స్ కేసులో దొరికిన వారికి ఇరువై రోజుల నుండి ఇరువై సంవత్సరాల వరకు శిక్షలు పడే అవకాశాలు ఉన్నాయనిఅన్నారు. ఈ మధ్య కాలంలో విద్యార్థులు యువత గంజాయి మత్తుకు బానిస అవుతున్నారని అలాంటి మత్తు పదార్థాలను సేవించడం చట్టరీత్య నేరమని అన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కాంక్షించిన కలలను సాకారం చేసు కోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి సత్ప్రవర్తన కలిగి ఉండి భవిష్యత్తులో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శరత్‌బాబు, ఉపాన్యాసకులు ఐలయ్య, పలువురు ఉపాన్యాసకులు పాల్గొన్నారు.

# పాగొట్టుకున్న ఫోన్‌ను అప్పగించిన ఎస్సై

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణానికి చెందిన ఒక వ్యక్తి తన సామ్‌సంగ్ స్మార్ట్‌ఫోన్ పోగొట్టుకోగా ఎస్సై గొల్లపల్లి అనూష ఫోన్‌ను గుర్తించి అవ్యక్తికి అప్ప గించారు. ఈ మేరకు ఈనెల 15న చొప్పదండికి చెందిన క్రిష్ణయ్య తన ఫోన్‌ను పోగొట్టుకున్నారు. ఈ మేరకు ఆయన ఫోన్ పోయిందని ఫిర్యాదు చేసారు. కేవలం పదిరోజుల వ్యవదిలోనే ఫోన్‌ను పోగొట్టుకున్న బాదితునికి అప్పగించారు ఈసందర్భంగా కృష్ణయ్య ఎస్సైకి కృతజ్ఞతలు తెలిపారు.

# హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో నందగిరి బృందం ఒగ్గు కళా ప్రదర్శన

పెగడపల్లి- ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని నందగిరి గ్రామానికి చెందిన శ్రీ కొమురెల్లి మల్లన్న ఒగ్గు కళా బృందం సింగారపు రాజ్‌కుమార్ అధ్వర్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఒగ్గు కళా ప్రధర్శన నిర్వహించారు. యూనివర్సిటీలో 23, 24 తేదిలలో జరిగిన ఒగ్గు కథ జానపద కళారూపం ప్రదర్శనలో ఆవకాశం రావటంతో శ్రీ కొమురెల్లి మల్లన్న ఒగ్గు కళా బృందం ఒగ్గు కళా ప్రదర్శన నిర్వహించి అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా సింగారపు రాజ్‌కుమార్ ఒగ్గు కళాబృందాన్ని మండల నాయకులు అభినందించారు. కళా బృందం సభ్యులు ఒదయ్య, రాజమల్లు, చంద్రయ్య, హరీష్, భూములు, రాయమల్లు, స్వామి, శివరాం, సూర్య తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ హస్టళ్లలో సమస్యలు పరిష్కారించాలి

– ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్



**చొప్పదండి ప్రభాతవార్త:** సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో నెలకొన్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కారించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు పలు హస్టళ్లను అయన సందర్శించి మాట్లాడారు. సాంక్షేమ వసతి గృహాలలో గురుకులాలలో ప్రభుత్వం హెల్త్ క్యాంపులు నిర్వహించాలని కోరారు. పెరిగిన ధరలకు అనుకూలంగా మెస్ చార్జీలను పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ప్రైవేటు ఉపాధ్యాయులకు ఘన సన్మానాలు

చొప్పదండి ప్రభాతవార్త:



మండలంలోని పలు ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తున్న పలువురు ఉపాధ్యాయులను ట్రస్మా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు యాదగిరి శేఖర్రావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ మేరకు గీతా విద్యాలయం పాఠశాల నుండి ఉపాధ్యాయులు కె. పద్మ, ఎండి లతీఫ్, క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ నుండి ఆర్. గంగాధర్, పి. శ్రావణ్‌కుమార్, వీణాధరి హై స్కూల్ నుండి టి. శ్రీనివాస్, ఎన్. ఆంజనేయులు, ఎక్సలెంట్ హై స్కూల్ నుండి డి. సాయిభవాని, జి. అఖిల, లిటిల్స్ ఐలాండ్ పాఠశాల నుండి పి. బాగ్య, కె. శైలజ, సెయింట్ మదర్ థెరిస్సా పాఠశాల నుండి ఇ. కరుణ, కె. శైలజ,అక్షయ పాఠశాల నుండి ఎస్.శిరీషా, కె. అఖిల, ఆకాష్ పబ్లిక్ స్కూల్ పాఠశాల నుండి వి. రజిత, జి. స్వప్న, గీర్వాణి విద్యాలయం నుండి జి. లత, జె. సుమలత, తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర నాయకులు పుల్యాల లక్ష్మారెడ్డి, మండల శాఖ అధ్యక్షులు గుర్రం ఆనందరెడ్డి, నాయకులు నాగోతు వినోద్‌కుమార్, కునమల్ల దేవానంద్, కడారి రవికుమార్, తిప్పర్తి శ్రీనివాస్, కొండ గంగయ్య, తమ్ముడి కనకరాజు, కుర్మచలం రత్నాకర్, మేడిశంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# లింక్ రోడ్ మంజూరుకై విప్‌కు వినతిపత్రం

పెగడపల్లి- ప్రభాతవార్త :



మండలంలోని రాములపల్లి కాలువ నుండి రంగధాముపల్లి వరకు లింక్ రోడ్డు మంజూరు చేయాలని రాములపల్లి నాయకులు, రైతులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు ధర్మపురి క్యాంపు కార్యాలయంలో బుధవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విప్ సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు కృషి చేస్తానని హమీ ఇచ్చిరు. ఈ కార్య క్రమంలో నాయకులు అమిరిశెట్టి లక్ష్మినారయణ, కడారి తిరుపతి, కట్ట శ్రీనివాస్, నీరటి రాజేంధర్, దీకొండ మహేంధర్, నీలం రమేష్, మల్లేశం, లింగయ్య, కిష్టయ్య, మల్లయ్య, తిరుపతి, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త

# కబడ్డి పోటీల్లో సైనిక్ విద్యార్థులకు ప్రతిభ

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని రుక్మాపూర్ సాంఘిక సంక్షేమ శాఖ సైనిక్ పాఠశాల విద్యార్థులు హుజురాబాద్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి అండర్ – 14 కబడ్డీ విభాగంలో జిల్లా స్థాయి మొదటిస్థానాన్ని కైవసం చేసుకున్నారని సైనిక్ స్కూల్‌డైరెక్టర్ కె.సి.రావు, ప్రిన్సిపాల్ కాళహస్తి తెలిపారు. అత్యుత్తమ శిక్షణ ఇచ్చిన పి.డి. ఇనాక్, పి.ఇ.టి. విక్రమ్‌లను వారు ప్రత్యేకంగా అభినందించారు.

# రైతన్నల అభ్యున్నతే కాంగ్రెస్ లక్ష్యం

– కాంగ్రెస్ మండలశాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి



**చొప్పదండి ప్రభాతవార్త:** అహర్నిశలు శ్రమించే అన్నదాత అభ్యున్నతి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల శాఖఅధ్యక్షులు ఇప్పశ్రీనివాస్ రెడ్డి అన్నారు. రైతాంగం సాగు నీరుకు ఇబ్బంది పడకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి పకడ్బంది ప్రణాళికను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం విజ్ఞపన మేరకు గుమ్లాపూర్, కాట్నపల్లి, తదితర గ్రామాల రైతులకు సాగునీరు అందించేందుకు తూములు ఏర్పాటు చేసేందుకు నిధులను కేటాయించాలని తెలిపారు. ఈ మేరకు నియోజకవర్గంలోని వరద కాలువ ఎస్ఆర్ఎస్పి కెనాల్ మద్యన గల నాన్ కమాండ్ ఏరియాకు వరద కాలువకు తూములు ఏర్పాటు చేసి అక్కడి రైతాంగానికి సాగునీరు అందించేందుకు ఈ నెల 27న చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం గుమ్లాపూర్‌లో అభివృద్ది పనులను ప్రారంభిస్తారని తెలిపారు. ఈ ప్రారంభోత్స వానికి నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# పొట్టి శ్రీరాములు పెరును తొలగించవద్దు

చొప్పదండి ప్రభాతవార్త:



తెలుగు విశ్వ విద్యాలయానికి అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును తొలగించవద్దని, తొలగించాలనే నిర్ణయం సరైంది కాదని మండల సంఘాల సమాఖ్య నాయకులు పేర్కొంటూ నిరసన వ్యక్తం చేశారు. ఈమేరకు మండల తహసీల్దార్ నవీన్‌కుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం క్యాబినెట్ సమావేశంలో పేరు తొలగించాలని తీర్మాణం చేయడం ఆర్యవైశ్యులు తీవ్రంగా ఖండిస్తున్నారని తెలిపారు. ఏదైనా కొత్త ప్రాజేక్టులకు సురవరం ప్రతాపరెడ్డి పేరును పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తితో మహిళల ఆర్థిక అభ్యున్నతి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**- రుద్రవరంలో ఇందిరా మహిళా శక్తి యూనిట్లు ప్రారంభించిన విప్**

వేములవాడ, ప్రభాతవార్త.



కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకంతో మహిళలు ఆర్థిక అభ్యున్నతి సాధించే దిశగా ముందుకు సాగుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం వేములవాడ పట్టణంలో బ్యూటీ పార్లర్, వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో ఓపెన్ జిమ్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా అంబేద్కర్ స్వయం స్వశక్తి సంఘం వారి ఆధ్వర్యంలో డైరీ పార్లర్, శ్రీ లక్ష్మి స్వయం స్వశక్తి సంఘం వారి ఆధ్వర్యంలో లేడీస్ ఎంపోరియంను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని, వారికి కావాల్సిన ప్రోత్సాహకాలు అందిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారని, ప్రతి ఏటా 20వేల కోట్లు వెచ్చించి బ్యాంక్ ద్వారా వారి జీవన ఉపాధిని పెంపొందించే కార్యక్రమాన్ని చేపడుతూ మహిళా సాధికారత లక్ష్యంగా ముందుకు పోతున్నారని అన్నారు. జిల్లాలో ఇంచుమించు 9985 మహిళా సంఘాలలోని 109000 మంది సభ్యులు ఉన్న వారిలో ఎవరైతే ఉపాధి పరిశ్రమలు పెట్టుకోవడానికి ముందుకు వస్తున్నారో రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో 600 కోట్లతో వారికి బ్యాంక్ రుణాలు ఇప్పిస్తున్నామని తెలిపారు. 7079 మందికి యూనిట్లకు ప్రస్తుతం 3030 మందికి నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. ముంపు గ్రామాల సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తానని పేర్కొన్నారు. మహిళా తల్లులు ఇందిరా మహిళా శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకొని ఆ దిశలో ముందుకు సాగాలి

**- వేములవాడ ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి**

వేములవాడ, ప్రభాతవార్త.

జీవితంలో విద్యార్థి దశ చాలా కీలకమైందని, ఈ దశలో ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ఆ దిశగా ముందుకు సాగాలని వేములవాడ ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి అన్నారు. వేములవాడ పట్టణ పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులకు బ్లాంకెట్స్ అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదల, ఓపికతో కష్టపడినప్పుడు మంచి విజయాలు సాధిస్తారని అన్నారు. ఉన్నత ఆశయాలు, చదువులో ముందంజ, సమాజంలో రేపు గొప్ప పౌరులుగా తీర్చిదిద్దడానికి ఉపయోగపడుతుందని అన్నారు. విద్యార్థినులు క్రమశిక్షణ, సామర్థ్యం, పాజిటివ్ ఆలోచనలతో జీవితంలో ముందుకు సాగాలని అన్నారు. జిల్లాలో షీ టీమ్ సమర్థవంతంగా మహిళ రక్షణనే ధ్యేయంగా పని చేస్తుందని అన్నారు. సోషల్ మీడియా ద్వారా గానీ, ఇబ్బందులకు గురి చేసిన, ఈవ్ టీజింగ్ చేసిన ఎవరైనా వెంబడిస్తే వెంటనే జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425కి లేదా



డయల్ 100కి సమాచారం అందించాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ వీర ప్రసాద్, కళాశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## మండల విద్యాధికారిగా మహేష్

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలం నూతన ఎంఈఓ సిరిమల మహేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన విద్యాధికారిని పలువురు శాలువాలు పుష్పగుచ్చాలతో అభినం దించారు.

## మల్యాల విద్యాధికారిగా జయసింహరావు

మల్యాల, ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఇంచార్జీ మండల విద్యాధికారులుగా నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయగా ఈ మేరకు మల్యాల మండలం ఇంచార్జీ విద్యాధికారిగా ఎన్. జయసింహరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల విద్యా వనరుల కేంద్రంలో ఇప్పటి వరకు విధులు నిర్వహించిన అయిత శ్రీనివాస్ నుండి ఇంచార్జీ ఎంఈవో గా ఆయన బాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఆర్సి, సిబ్బంది పాల్గొన్నారు.

## జడ్పిహెచ్ఎస్ పండ్ల మొక్కలు నాటిన మాజీ సర్పంచ్

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో జడ్పిహెచ్ఎస్ మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, మాజీ ఎస్ఎంసి చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయురాలు పద్మ, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, పాఠశాల ఆవరణలో పండ్ల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆకుల మహేందర్ మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలో మా తండ్రి ఆకుల సాంబయ్య జ్ఞాపకార్థంగా పండ్ల మొక్కలు నాటుతామని వారన్నారు.

## ఏఐఏవైఎస్ మండల కమిటి ఎన్నిక సన్నాహక సమావేశం

శంకరపట్నం, ప్రభాత వార్త:



శంకరపట్నం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ ఇంచార్జీ దేవునూరి కిష్టయ్య ఆధ్వర్యంలో బుధవారం మండల కమిటీ నియామకానికి కై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంఘం జిల్లా అధ్యక్షులు జేరిపోతుల మహేందర్, రాష్ట్ర సభ్యుడు జిల్లా ఇంచార్జీ అంతడుపుల సంపత్, జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ.... ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం 16 రాష్ట్రాల్లో క్రియాశీలకంగా పనిచేస్తుందని, అంబేద్కర్ ఆశయ సాధన కై పోరాడుతూ జిల్లా, రాష్ట్ర స్థాయిలో దళితులపై జరుగుతున్న దాడులు అన్యాయాలపై పోరాటం చేస్తుందని, ఈ సంఘం 1977 లో స్థాపించబడి అనేక కార్యక్రమాల్లో క్రియాశీలకంగా బడుగు, బలహీన వర్గాల సమస్యలపై నిర్విరామంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈనెల 29న నూతన మండల కమిటిని ఎన్నుకొనున్నట్లు ఆయన పిలుపునిచ్చారు. ఆసక్తి గల ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీల అంబేద్కర్ వాదులు నూతన కమిటీలో సభ్యులుగా చేరవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఏవైఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గరిగే ప్రభాకర్, మండల అధ్యక్షుడు గొట్టె అర్జున్, మండల ప్రధాన కార్యదర్శి దేవునూరి కుమారస్వామి, అంబేద్కర్ వాది బండారి తిరుపతి, సభ్యులు ఎలుకపల్లి సుధీర్, దేవునూరి మల్లేష్, ఎలుకపల్లి కళ్యాణ్, తాళ్ళపల్లి అజిత్ తదితరులు పాల్గొన్నారు.




## ఆక్రమణలు తొలగింపు జేయించిన ఆలయ ఈవో

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ జాతర గ్రౌండ్‌లో ఆలయ స్థలాన్ని ఆక్రమించి, వ్యాపారం చేస్తున్న వారిని గుర్తించి యాత్రికులకు అసౌకర్యాన్ని కలిగిస్తున్న వారి ఆక్రమణలను ఆలయ ఈవో వినోద్ రెడ్డి సిబ్బందితో తొలగింపజేయించారు. ఈ కార్యక్రమంలో ఈవో వినోద్ రెడ్డి, ఈఈ రాజేష్, డిఈ మహిపాల్ రెడ్డి, ఏఈఓ శ్రవణ్, విజయ్, పర్యవేక్షకులు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఎస్పిఎఫ్ సిబ్బంది ఉన్నారు.

## నిరుపేద కుటుంబానికి చేయూత

**- అండగా నిలిచిన ఎన్ఆర్ఐలు**

**- అభినందించిన ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి**

చందుర్తి, ప్రభాతవార్త.



నిరుపేద కుటుంబానికి గ్రామస్తులు, ఎన్ఆర్ఐలు చేయూతనందించారు. ఇటీవల వర్షాలతో చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన బంటు రవి ఇల్లు కూలిపోగా ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి చేతుల మీదుగా బుధవారం ఆర్థిక సహాయం అందజేసి ఆదుకున్నారు. గ్రామ అభివృద్ధి కమిటీతోపాటు గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐలు 20వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎఎస్పీ శేషాద్రిని రేడ్డి మాట్లాడుతూ స్వగ్రామంపై మమకారంతో పలు అభివృద్ధి పనులకు తోడు, సామాజిక సేవ కార్యక్రమాలతో సహాయ చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న గ్రామస్తులను, ఎన్ఆర్ఐలను అభినందించారు. ఈ కార్యక్రమంలో చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు, గ్రామస్తులున్నారు.

## అనారోగ్యంతో కాంగ్రెస్ నాయకుడు మృతి

ఎలిగేడు, ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎలిగేడు వ్యవసాయ సహకార సంఘం మాజీ డైరెక్టర్ కొప్పెర తిరుమల్‌రెడ్డి(42) అనారోగ్యంతో మృతి చెందాడు. గత కొంతకాలంగా హైదరాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో బుధవారం మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. తిరుమల్ రెడ్డి మృతి పట్ల పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతునికి కూతురు,కొడుకు ఉన్నారు.విషయం తెలిసిన వెంటనే కాంగ్రెస్ నాయకులు ప్రగాఢ సంతాపం తెలిపారు.

## జువ్వాడ సూర్యారావును పరామర్శించిన మాజీ మంత్రి రాజేశంగౌడ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జూబ్లీహిల్స్ అపోలో హాస్పిటల్ నందు మాజీ ధర్మపురి దేవస్థానం చైర్మన్ జువ్వాడ సూర్యారావును పరామర్శించిన మాజీ మంత్రి తెలంగాణ మొదటి ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ జి.రాజేశంగౌడ్, లోక్ జనశక్తి పార్టీ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ కొమ్మినేని వికాస్ తన ఆరోగ్యం పట్ల డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటి పాలకవర్గం బాధ్యతల స్వీకరణ

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**
బోయినిపల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటి నూతన పాలకవర్గాన్ని నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో బుధవారం బోయినిపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి నూతన పాలకవర్గం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన మార్కెట్ కమిటి మార్కెట్ చైర్మన్ ఎల్లేష్ యాదవ్, వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి లు మాట్లాడుతూ.... మా నియామకానికి కృషి చేసిన చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం, పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణా రెడ్డి, తదితర మండల, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, మండల రైతాంగ సంక్షేమానికి కృషి చేస్తామని వెల్లడించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణా రెడ్డి, నూతన వ్యవసాయ మార్కెట్ కమిటి పాలకవర్గానికి పుష్ప గుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో ఘనంగా సన్మానించారు.






# సీజనల్ వ్యాదులపై అవగాహన కల్పించిన ఫార్మసీ విద్యార్థులు

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**
మండలంలోని రామకృష్ణ కాలనీలో గల వాగేశ్వరీ ఫార్మసీ కళాశాలలో సెప్టెంబర్ 25 న ప్రపంచ ఫార్మసీ దినోత్సవం ను ఘనంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పోరండ్ల గ్రామంలో సీజనల్ వ్యాదులు డెంగ్యూ, చికెన్‌గున్యా, టైఫాడ్ వ్యాధి లక్షణాలు ,వాటికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ తీసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల జనరల్ సెక్రటరీ డాక్టర్ గంద్ర శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులను అభినం దించారు. అనంతరం ఫార్మసిస్టు డే సందర్భంగా నిర్వహించిన విడియో చిత్రీకరణ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సం యుక్త కార్యదర్శి డాక్టర్ డి. శ్రీని వాస్‌రెడ్డి, సి. హెచ్. ప్రకాశ్‌రెడ్డి, వి. వినోద్, పోరండ్ల ప్రత్యేక అధికారీ ఏ. మౌనిక, పంచాయతీ కార్యదర్శి. డి. తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



# ముత్తారం ఎంఇఓగా ఇ.ఓదెలు

**ముత్తారం, ప్రభాతవార్త.**



ముత్తారం మండల ఎంఇఓగా ఇ.ఓదెలు బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. అడవీ శ్రీరాంపూర్ హెచ్‌ఎంగా విధులు నిర్వహిస్తున్న ఇ.ఓదెలును ముత్తారం ఎంఇఓగా నియమిస్తూ జిల్లా అధికారుల ఉత్తరు ్వల మేరకు ఆయన బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు ఎంఇఓ ఓదెలును పూలబొకే అందజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు.

# సమస్యల పరిష్కారంలో కార్మికుల వెన్నంటే ఐఎన్‌టియుసి

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**



సమస్యల పరిష్కారంలో సింగరేణి కార్మికుల వెన్నంటే ఐఎన్‌టియుసి ఉంటుందని సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి అన్నారు. సింగరేణి ఓసిపి 3 సిహెచ్‌పిలో సెంట్రల్ కౌన్సెల్ మెంబర్ నవీన్ కుమార్, ఆర్జీ 2 బ్రాంచ్ సెక్రటరీ ప్రణయ్, సిహెచ్‌పి ఎగ్జిక్యూటీవ్ మెంబర్ మధు అధ్యక్షతన బుధవారం గేట్ మీటింగ్ జరిగింది. ఈ గేట్ మీటింగ్ సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ అక్రమ్, ఆర్జీ 2 వైస్ ప్రెసిడెంట్ కొత్త సత్యనారాయణ రెడ్డి, జిల్లా అధ్యక్షులు వడ్డెపల్లి దాస్, సెంట్రల్ కమిటీ మెంబర్ ప్రభాకర్, లింగమూర్తి, దశరథం, అక్బర్ అలీ పాల్గొని మాట్లాడారు. ఎల్లో కార్డ్, రెడ్ కార్డ్, గ్రీన్ కార్డ్ వంటి కార్మిక వ్యతిరేక నిర్ణయాలను ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో తొలగించడం జరిగిందనిఅన్నారు. గత 134 ఏళ్ల సింగరేణి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కాంట్రాక్ట్ కార్మికులకు ఈ సారి లాభాల వాటా 5వేల రూపాయల కార్మికులకు ఇప్పించడం జరిగిందని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో ఐఎన్‌టియుసి ముందుండి కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోడే తిరుపతి, కోటేశ్వర రావు, రాజమౌళి, మర్రి మల్లయ్య, వెంకటేష్, శ్రీనివాస్, రవీందర్, వీరన్న, మాదాసు వెంకటేశం తదితరులున్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**
మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు మండలంలోని మన్నెంపల్లి గ్రామంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అద్యక్షులు తూముల శ్రీనివాస్ ఆద్వర్యంలో గ్రామంలోని లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుపేదలకు అండగా ఉంటారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి రావుల శ్రీనివాస్ గౌడ్, పొట్ట శ్రీనివాస్ యాదవ్, పార్నంది కిషన్, రాజయ్య, మార్త దశరధం, కామెర కనుకయ్య, జేజేల సంపత్, తాళ్లపల్లి కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ పండుగకు అన్ని ఏర్పాట్లు

**- ముత్తారం ఎంపిడిఓ సురేష్**

**ముత్తారం, ప్రభాతవార్త.**



ముత్తారం మండలంలోని అన్ని గ్రామాల్లో బతుకమ్మ పండుగకు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఎంపిడిఓ సురేష్ అన్నారు. బుధవారం మండలంలోని ఓడేడు గ్రామంలో బతుకమ్మ వేడుకలకు సంబంధించి ఏర్పాట్లు చేపట్టే స్థలాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లపై కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు. బతుకమ్మ వేడుకల్లో ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపడుతున్నట్లు తెలిపారు. ఆయన వెంట సింగల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, నాయకులు దాసరి చంద్రమౌళి గౌడ్ తదితరులున్నారు.

# అల్పాహారం పంపిణీ

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



గోదావరిఖని లక్ష్మీనగర్‌లో బుధవారం ఉదయం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ కజంపురం రాజేందర్, తెలంగాణ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ వైస్ ప్రెసిడెంట్ విలాసాగరపు శ్రీనివాస్‌తోపాటు తదితరులున్నారు.

# పదవీ విరమణ పొందిన క్వాలిటీ జిఎంకు సన్మానం

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



సింగరేణిలో గత 35 సంవత్సరాలుగా విశిష్ట సేవలు అందించి, క్వాలిటీ జనరల్ మెనేజర్ స్థాయిలో విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన కె. వెంకటేశ్వర రావును బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, బొకే అందజేసి, సన్మానించారు. ఈకార్యక్రమంలో నాయకులు గుండబోయిన భూమయ్య యాదవ్, కొమురవెల్లి విశ్వనాథ్, చిగురు లక్ష్మణ్, పూసాల నరేష్, వినోద్ కుమార్ తదితరులున్నారు.

# ఘనంగా పండిట్ దీన్‌దయాల్ జయంతి వేడుకలు



**మానకొండూర్, ప్రభాతవార్త :**
మండల కేంద్రంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ ఆధ్వర్యంలో జన్‌సంఘ్ వ్యవస్థాపకులు పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ 108వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమల్ల ఆంజనేయులు హాజరై మాట్లాడుతూ డాక్టర్ శ్యామప్రసాద్‌ముఖర్జీ మరణానంతరం జనసంఘ్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి భారతీయ జనసంఘ్‌ను ముందుకు నడిపించారు. ఏకాత్మ మానవతా వాదం సిద్ధాంతాన్ని రూపొందించి సనసంఘ్‌కు ఒకగొప్ప సిద్ధాంతకర్త అయ్యారు. ఇప్పటికీ బీజేపీ అతని సిద్ధాంతాలనే అనుసరిస్తుందని అన్నారు. అనంతరం మానకొండూర్, చెంజర్ల, గట్టుదుద్దెనపల్లి గ్రామాలలో బీజేపీ సభ్యత్వాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కేంద్ర ఫిలిం బోర్డు మెంబర్ రంగు భాస్కరాచారి, లక్ష్మణాచారి, శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు భాసబోయిన ప్రదీప్‌యాదవ్, మార్క సుమతి తదితరులు పాల్గొన్నారు.

# లింగాపూర్‌లో బిజెపి సభ్యత్వ నమోదు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**
లింగాపూర్ గ్రామంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ముందుగా పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ 108వ జయంతి వేడుకలను చేపట్టారు. ముఖ్య అతిథిగా బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి హాజరై దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం గ్రామంలోని బూత్ నెంబర్ 35, 36లో 300 మందికి మెంబర్ షిప్ చేయించారు. ఈ కార్యక్రమంలో కందుల సంతోష్, పులి నరేష్, బందారపు సతీష్, సంగ రాజయ్య, ఇరికిల్ల తిరుపతి, చాంద్ పాషా, వడ్లకొండ రామస్వామి, వడ్లకొండ గట్టయ్య, పులి రమేష్, అర్శనపల్లి రాజలింగు, సత్తయ్య తదితరులున్నారు.



# ఎంసి చైర్మన్‌కు కాంగ్రెస్ నేతల సన్మానం

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**
సిరిసిల్ల ఎఎంసి చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన వేముల స్వరూప తిరుపతి రెడ్డిలను కాంగ్రెస్ తంగళ్ళపల్లి మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ జె (టోనీ) ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం, డైరెక్టర్‌లు పొన్నాల పర్శ రాములు, ఆరెపల్లి బాలు, మాజీ ఎంపిటిసి బైరినేని రాము, కాంగ్రెస్‌పార్టీ మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ల భరత్ గౌడ్, చెన్నమనేని ప్రశాంత్, కొత్త రవి, మీరాల శ్రీనివాస్, మనోజ్, విక్కీ తదితరులున్నారు.

# కళ్యాణలక్ష్మి చెక్కుల కోసం మూడు గంటల పాటు ఎదురుచూపులు

బుగ్గారం,ప్రభాతవార్త :



లబ్దిదారులు కళ్యాణలక్ష్మి చెక్కుల కోసం మూడు గంటల ఎదురు చూసి నిరసించిపోయారు. జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రం ఎంపిడివో కార్యాలయంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ చేతుల మీదుగా బుధవారం సుమారు 29 లక్షల విలువచేసే 28 చెక్కులు లబ్దిదారులకు పంపిణీ చేశారు.అనంతరం మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి చెక్కులను అందుకున్న లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ విడతలో చెక్కులు రాని వారికి మరో విడతలో పంపిణీ చేస్తామని బుగ్గారం మండలంలో ఇటీవలే ప్రభుత్వ కార్యాలయాల నూతన భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని,త్వరలోనే వాటి నిర్మాణాలు పూర్తి చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలుచేసి తీరుతామని చెప్పారు.ఇటీవల రైతులకు 2 లక్షల రూపాయల రుణాలను మాఫీ చేయడం జరిగిందని త్వరలోనే మిగితా లబ్దిదారులకు మాఫీ చేస్తామని అన్నారు.కొత్తరేషన్ కార్డులు త్వరలోనే అందిస్తామని,దానిపై ప్రభుత్వం కసరత్తు చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,కాంగ్రెస్‌పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల పెండింగ్ బిల్లులను చెల్లించాలి

**- బిజెపిఎంపీ ఈటెల రాజేందర్‌కు సర్పంచ్‌ల సంఘం వినతి**

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తెలంగాణ గ్రామ పంచాయతీలలో పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించేలా కృషి చేయాలని కోరుతూ బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్‌ను హైదరాబాద్‌లోని బిజెపి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం నేతలు బుధవారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామ పంచాయతీల పెండింగ్ బిల్లులపై స్పందించి, ప్రభుత్వం చెల్లించేలా కృషి చేయాలని, అదేవిధంగా తెలంగాణ గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను, తాజా మాజీ సర్పంచ్‌లను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. వినతి అందజేసిన వారిలో రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు గూడూరు లక్ష్మి నర్సింహా రెడ్డి, జెఎసి అధ్యక్షుడు సర్వే యాదయ్య గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్ల మధు, మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముథోల్ రాజేందర్, తోటకురి బీరప్ప, పంబ కరుణాకర్, సముద్రాల కొయ్యడ రమేష్ తదితరులున్నారు.

## సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌కు సన్మానం

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



సిరిసిల్ల ప్యాక్స్ కార్యాలయంలో సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ చైర్మన్ వేముల స్వరూప తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్‌లను సిరిసిల్ల ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్ గౌడ్, వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకట రమణా రెడ్డి, పాలక వర్గ సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా లబ్దిదారులకు 5లక్షల షిప్‌లోన్, 8లక్షల రూపాయలు ల్యాండ్ డెవలప్‌మెంట్ స్కీం, 2లక్షల రూపాయల డైరీ ఫామ్ కోసం మొత్తం 15లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ క్యాక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్ బైరి ప్రభాకర్,గడీల సురేష్, వి.శ్రీధర్ రావు, బండి దేవేందర్ యాదవ్, గన్యా నాయక్, సత్తు వెంకట్ రెడ్డి, శనిగరపు లక్ష్మి, కె.పర్శయ్య, సిఇఒ బుర్ర నరేష్ తదితరులున్నారు.

## డిజిఎం పర్సనల్‌కు వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ప్రకటించిన లాభాల బోనస్ 5వేల రూపాయలను కన్వేయన్స్ డ్రైవర్లకు నేరుగా అకౌంట్‌లోజమా చేయాలని డిజిఎం పర్సనల్ కిరణ్‌బాబుకు కాంట్రాక్టు కార్మికుల సంఘం (ఎస్‌సికెఎస్) ఆధ్వర్యంలో గురువారం వినతి అందజేశారు. వినతి అందించిన వారిలో ఆర్జీ 1 డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇండ్ల ఒదెలు, ఆకుల తిరుపతి, సంపత్, శ్రావణ్, రమేష్, నరేష్, ప్రవీణ్ తదితరులున్నారు.

## ఎంఇఓగా బాధ్యతలు స్వీకరించిన గాలిపల్లి కృష్ణ హరి

ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.



ఎల్లారెడ్డిపేట మండల ఎంఇఓగా బొప్పాపూర్ గ్రామానికి చెందిన గాలిపల్లి కృష్ణ హరి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మొదట ఇల్లంతకుంట మండలం దాచారం గ్రామంలో ఉపాధ్యాయులుగా పని చేసిన ఆయన రాచర్ల తిమ్మాపూర్ జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులుగా చురుకుగా పని చేసి ప్రస్తుతం ఎల్లారెడ్డిపేట మండల విద్యాధికారిగా ఎదిగారు. డిఇఒ ఎ.రమేష్ కుమార్ ఎంఇఓగా ఆయనకు నియామకపు పత్రాన్ని అందజేయగా, బాధ్యతలను చేపట్టారు. ఇటీవల ఉపాధ్యాయుల దినోత్సవం రోజున జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా కూడా ఆయన అవార్డు అందుకున్నారు.

## నికర లాభంపై 33శాతం ఇప్పించాల్సిన బాధ్యత గెలిచిన సంఘాలపై ఉంది

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి సంస్థ సాధించిన 4701 నికర లాభంపై 33శాతం వాటా కార్మికులకు ఇప్పించాల్సిన బాధ్యత గెలిచిన సంఘాలపై ఉందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహా రావు అన్నారు. జిడికె 11వ ఇంక్లయిన్ గనిలో జంగపల్లి మల్లేష్ అధ్యక్షతన బుధవారం గేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023-24 సంవత్సరానికి వచ్చిన నికర లాభం 4701 కోట్ల రూపాయలు కాగా, దాన్ని మసిబూసి మారేడుగాయ చేసి రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం కంపెనీ అవసరాల రిత్యా పెట్టుబడుల కోసమని రూ.2289 కోట్లు పక్కకు పెట్టి మిగతా వాటిపై మాత్రమే 33శాతం కార్మికులకు లాభాలు ప్రకటించడం కార్మికులను మోసం చేయడమేనని అన్నారు. నికర లాభాన్ని స్థూల లాభంగా ఏఐటియుసి నాయకులు చెప్పడం వారి అవివేకానికి నిదర్శనమని అన్నారు. ఇప్పటికైనా న్యాయంగా రావాల్సిన వాటాను కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఆరెపల్లి రాజమౌళి, మండే శ్రీనివాస్, తోట నరహరి రావు, ఆసరి మహేష్, జెల్లా గజేంద్ర, జంగపల్లి మల్లేష్, నవీన్ కుమార్, సతీష్ కుమార్, రామన్న, దేవేందర్, రవితేజ తదితరులున్నారు.

## ప్రభుత్వ విద్యా రంగాన్ని గాడిన పెట్టే చర్యలను స్వాగతిస్తున్నాం

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

దశాబ్ద కాలంగా రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా రంగం గాడి తప్పిందని, ప్రస్తుత ప్రభుత్వం గాడి తప్పిన ప్రభుత్వ విద్యా రంగాన్ని గాడిన పెట్టే చర్యలను చేపట్టడాన్ని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా పక్షాన స్వాగతిస్తున్నామని జిల్లా అధ్యక్షులు పాకాల శంకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గుండమనేని మహేందర్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో తంగళ్ళపల్లిమండలంలోని బడుల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు పాఠశాలల్లో సందర్శించి, సభ్యత్వ నమోదు చేయించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ హామీ మేరకు సిపిఎస్‌ను రద్దు చేసి, ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని, పెండింగ్‌లో ఉన్న డిఎలు చెల్లించాలని, పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలని కోరారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, 010 కింద జీతాలు చెల్లించాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పర్వాల రవీందర్, జిల్లా కార్యదర్శి ఆడేపు శివ కుమార్, ఎంఎస్‌టిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, మండల బాధ్యులు నాగరాజు, సుధీర్, బాలరాజు తదితరులున్నారు.



## మంచినీటి సహాయకులకు శిక్షణ కార్యక్రమం

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం రోజున గ్రామ మంచి నీటి సహాయకుల నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమం మొదలైంది.ఇందులో భాగంగా జగిత్యాల రూరల్,జగిత్యాల అర్బన్ మండలంలో గల అన్ని గ్రామ పంచాయతీల నుంచి ఒక్కొక్క గ్రామ మంచి నీటి సహాయకులను గుర్తించడం జరిగింది.వారికి 4 రోజుల నైపుణ్య శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.ఇందులో భాగంగా 4 అంశాలు హ్యాండ్ పంప్ రిపేర్ ఎలక్ట్రికల్ ప్లంబింగ్ క్వాలిటీపై అవగాహన వంటి అంశాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో జగిత్యాల అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు బి.గౌతంరెడ్డి,మిషన్ భగీరథ ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ పి.రమేష్,మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ డి.శేఖర్‌రెడ్డి,ఎంపిడివో రామదేవి,ఎంపివోలు రవిబాబు,సలీం, ఏఈ రాహుల్ రాజశేఖర్,గ్రామ మంచినీటి సహాయకులు పాల్గొన్నారు.

## తక్షణమే విద్యార్థులకు టాయిలెట్స్ నిర్మాణం చేయాలి

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ గ్రామం జాబితాపూర్ పాఠశాలను సందర్శించి విద్యార్థులు ఉపాధ్యాయులతో మాట్లాడారు.విద్యార్థులా పరిస్థితి చూస్తే హృదయం చలించిపోతుంది జాబితాపూర్ ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి విద్యార్థుల అసౌకర్యాలు మౌలిక వసతులపై విద్యార్థినిలు యాజమాన్యంతో మాట్లాడి పాఠశాలను సందర్శించిన జిల్లా పరిషత్ తొలి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ జాబితాపూర్ పాఠశాలలో 139 మంది విద్యార్థులకు ఒకటే టాయిలెట్ ఉండడం బాధాకరం తక్షణమే జాబితాపూర్‌లో పాఠశాల విద్యార్థులకు టాయిలెట్‌లా నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు జలేందర్ రూరల్ మండల సమన్వయ కమిటీ సభ్యులు చిత్తారి శ్రీనివాస్,పడిగేల గంగారెడ్డి,లక్ష్మణ్,మాజీ సర్పంచ్ బుర్ర ప్రవీణ్‌గౌడ్,మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు చిత్తారి సురేష్,బిసి సెల్ వైస్ ప్రెసిడెంట్ శేఖర్‌గౌడ్,నాయకులు మహేష్,సంతోష్,సాగర్,ప్రణయ్,నీలి ప్రతాప్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శం అభినందనీయం ఆ ....ఆపద్బాంధవులకు

బుగ్గారం,ప్రభాతవార్త :



అనారోగ్యంతో గత కొద్ది కాలంగా కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న తోటి మిత్రుడు బొడ్డు సురేష్‌కి జి.ప సెపా బుగ్గారం 2001-02 పదవ తరగతి మిత్రులు 30,500లు ఆర్థికసాయం కింద అందించడం జరిగిందని తెలిపారు.అదే విధంగా ఇంతకు పూర్వం గోపులాపూర్ వారి తోటి మిత్రురాలుకు కూడా 20 వేలు ఆర్థికసాయం చేసి ఆదర్శంగా నిలిచారు.వీటితోపాటు విదేశాల్లో ఉంటున్న వారి బంధువులు మరణించిన ఎడల వారు ఇంటికి వచ్చేంత వరకు మృతదేహాన్ని భద్రపరచడానికి ఉపయోగపడే శవపేటికను తీసుకునే ప్రయత్నంలో ఉన్నామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గడ్డం రమేష్,గాయని శ్రీనివాస్,గాలిపల్లి సతీష్,నక్క రాజు,తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బతుకమ్మ, దసరాకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- నియోజక వర్గ స్థాయి సమీక్ష సమావేశం, పాల్గొన్న కలెక్టర్**




**వేములవాడ, ప్రభాతవార్త:** ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండాద బతుకమ్మ, దసరా పండుగలకుఅన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఘనంగా చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించారు. బుధవారం వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆధ్వర్యంలో రైతు వేదిక ఆవరణలో వేములవాడ నియోజక వర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో జాప్యం జరగడం వల్ల గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్ పాలన కొనసాగుతుందని, రానున్న దసరా, బతుకమ్మ, దీపావళి పండుగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆయా గ్రామాల్లో ఉన్న స్పెషల్ ఆఫీసర్లు, ఇన్‌ఛార్జిలు ప్రభుత్వం తరుపున చూడాలని పేర్కొన్నారు. గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్లు, ఇన్‌ఛార్జిలు స్పెషల్ డ్రైవ్ చేపట్టి ఆయా గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ముఖ్యంగా గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, ప్రతి వీధులలో, ప్రధాన కూడళ్లలో వీధి లైట్లు వెలిగేలా చూడాలని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే సూచనలను, సలహాలను పాటిస్తూ ముందుకు పోవాలని అన్నారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మాట్లాడుతూ ఆయా మండలాల స్పెషల్ ఆఫీసర్లతో, గ్రామ కార్యదర్శులతో గ్రామాలలో ఏఏ సమస్యలు ఉన్నాయో అడిగి తెలుసుకన్నారు. వారు చేపడుతున్నట్లు పనులు, శానిటేషన్, విద్యుత్ దీపాలు, ఇంటి నిర్మాణ పర్మిషన్‌లు, పెండింగ్ పనులపై ఆరా తీశారు. రానున్న బతుకమ్మ, దసరా పండుగ నాటికి గ్రామాల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డిపిఓ శేషాద్రి, డిఎల్‌పిఓ గీత, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# షెడ్యూల్ ప్రకారం వయో వృద్ధుల వారోత్సవాల నిర్వహణ



**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- వయో వృద్ధుల వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** షెడ్యూల్ ప్రకారం వయో వృద్ధుల వారోత్సవాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో వయో వృద్ధుల వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. వయో వృద్ధుల వారోత్సవాల షెడ్యూల్, చేపట్టే కార్యక్రమాలను కలెక్టర్‌కు జిల్లా సంక్షేమాధికారి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబర్ 1న అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 1 వరకు చేపట్టిన వయో వృద్ధుల వారోత్సవాలను సజావుగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్, సూపరింటెండెంట్ కె.రాజయ్య, వయో వృద్ధుల కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# పోలీస్ డ్యూటీ మీట్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** న్యాయం జరగాలంటే సరైన ఆధారాలు,నేర దర్యాప్తు చాలా కీలకమని జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించడం జరుగుతుంది దానిలో భాగంగా డిజిపి ఆదేశాల మేరకు పోలీస్ అధికారులకు,సిబ్బందికి జిల్లాస్థాయి పోలీస్ డ్యూటీ మీట్ కార్యక్రమాన్ని బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ప్రారంభించారు.జిల్లాలో ఉన్న పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు. కంప్యూటర్,ఫోరెన్సిక్ సైన్స్,ఫింగర్ ప్రింట్స్, హ్యాండ్లింగ్,లిఫ్టింగ్,ప్యాకింగ్ విభాగంలో బాంబు డిస్పోజల్ స్క్వాడ్,పోలీస్ జాగిల విభాగంలో ట్రాకింగ్,ఎక్స్ప్లోజివ్ విభాగాల్లో పోటీలు,ఫోటోగ్రఫి,వీడియోగ్రఫి నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం కేసుల దర్యాప్తులో మెళుకువలు నేర్చుకునేందుకు పోలీస్ డ్యూటీ మీట్ దోహదపడుతుందన్నారు.అదే విధంగా పోలీస్ నైపుణ్యాలను ప్రదర్శించడానికి, ఆలోచనలను మార్పిడి చేసుకోవడానికి చక్కని వేదిక అన్నారు.ఈ డ్యూటీ మీట్‌లో ఉత్తమ ప్రతిభ చూపాలని అన్నారు.జాతీయ స్థాయిలో జరిగే పోలీస్ డ్యూటీ మీట్ విజేతలకు మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు.ప్రతిభ చూపిన వారికి రాష్ట్రాలు,జాతీయస్థాయిలో జరిగే పోలీస్ డ్యూటీ మీట్‌కు వివిధ ప్రాంతాల నుండి పోలీస్ అధికారుల మధ్య మరింత సహకారం,ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు.సంక్లిష్టమైన కేసులు పరిష్కరించడానికి దోహదపడుతుందన్నారు.పోలీస్ డ్యూటీ మీట్‌లో పాల్గొనే వారందరూ తమ అత్యుత్తమ ప్రదర్శనను అందించాలని,రాష్ట్రం తరపున ప్రాతినిద్యం వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీంరావు, డిఎస్పీలు రవీంద్రకుమార్,రంగారెడ్డి,ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, రఫీఖాన్, లక్ష్మినారాయణ,రామ నరసింహారెడ్డి,రవి,సురేష్,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్‌కుమార్,వేణు,ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాధితులకు అన్యాయం జరగవద్దు

**అందరం కలిసి కట్టుగా పనిచేసి బాధితులకు అండగా నిలవడం మన బాధ్యత**

**ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిహారం నిబంధనల ప్రకారం**

**సకాలంలో అందించుటకు తగు చర్యలు**

**ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్**






**జగిత్యాల బ్యూరోప్రభాతవార్త :** జిల్లాలో ప్రభుత్వ అధికారులు క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ పారదర్శకంగా ప్రజలకు సేవలను అందించాలని ప్రభుత్వ విప్,ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.బుధవారం రోజున కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నూతనంగా ఏర్పాటైన జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటైన తర్వాత మొదటి సరిగా ఈ సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.కమిటీకి ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ముఖ్యంగా జిల్లాలో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు వివిధ స్థాయిలలో పెండింగ్‌లో ఉన్నాయని వాటి పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.దళిత వర్గానికి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సకాలంలో న్యాయం జరిగేలా చూడడం తమ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. పెండింగ్‌లు ఉన్న వివాదంలో లేని భూములను, ఆదివాసీలు,గిరిజనుల భూములు కబ్జా కాకుండా చూడాలని,వారు కంప్లేట్ ఇచ్చిన వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ చేయాలని,ఆర్థికంగా చాలా చిన్న కుటుంబాల వారు ఉంటారని,వారికి అన్యాయం జరుగకుండా చూడాలని పోలీస్ యంత్రాంగాన్ని కోరారు.ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిహారంలో ఎటువంటి జాప్యం లేకుండా ముఖ్యమంత్రితో మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుండి జిల్లాకు నిదులు తీసుకువస్తానని తెలిపారు.ప్రభుత్వం తరపున పూర్తి సహకారం ఉంటుందని జాగ్రత్తగా వ్యవహరించి తప్పు చేసిన వారిని శిక్షించాలని ఈ సందర్భంగా తెలిపారు.జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులను ఎటువంటి జాప్యం లేకుండా త్వరగా పరిష్కరించి,బాధితులకు సత్వర న్యాయం అందించాలని తెలిపారు.రాయికల్ మండలంలోని కోయగూడెం గ్రామంలో ఆదివాసిలకు విద్యుత్ సౌకర్యం కల్పించుటకు గ్రామాన్ని విజిట్ చేసి రిపోర్ట్ సమర్పించాలని జగిత్యాల ఆర్డీవోను కలెక్టర్ ఆదేశించారు.అనంతరం జిల్లాలో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు,ఆయా కేసుల పరిష్కారానికి అధికారులు తీసుకున్న చర్యలు,బాధితులకు అందించవలసిన పరిహారంపై కమిటీ సభ్యులు చర్చించారు. జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,కోరుట్ల శాసనసభ్యులు డా.సంజయ్,ఎస్పీ అశోక్‌కుమార్,జగిత్యాల ఆర్డీవో మధుసూదన్,జగిత్యాల,మెట్‌పల్లి డీఎస్పీలు,జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి కె.రాజ్‌కుమార్,జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ సాయిబాబా,వివిధ శాఖల అధికారులు, ఎస్సీ,ఎస్టీ,అట్రాసిటీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ సహాయాలతో సామర్థ్యాలను మెరుగుపరుచుకోవచ్చు

(మొదటి పేజీ తరువాయి..)



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో ఉన్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి కమిషనరేట్‌లో పోలీస్ డ్యూటీ మీట్‌ను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా సిపి ఎం.శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిగా సారిగా తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ నిర్వహించడం జరుగుతుందని, కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ అధికారులకు, సిబ్బందికి సైంటిఫిక్ అయిడ్స్ టూ ఇన్వెస్టిగేషన్ ఈవెంట్, యాంటి సబాటేజ్ చెక్, కంప్యూటర్ అవేర్నెస్ కాంపిటీషన్ ఈవెంట్, డాగ్ స్క్వాడ్ కాంపిటీషన్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.



అక్టోబర్ 4న కమిషరేట్‌లో నిర్వహించే కాళేశ్వరం జోన్ స్థాయి పోలీస్ డ్యూటీకి ఎంపిక కావడం జరుగుతుందని, ఎంపికకాబడిన వారు తెలంగాణ రాష్ట్ర స్థాయిలో నిర్వహించే డ్యూటీ మీట్‌కు ఎంపికవడం జరుగుతుందని తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అధికారులు, సిబ్బంది జోన్ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచి రామగుండం కమిషనరేట్‌కు మంచి పేరు తీసుకు రావాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఎసిపి మడత రమేష్, సిసిఎస్ ఎసిపి వెంకటస్వామి, టాస్క్‌ఫోర్స్ ఎసిపి మల్లారెడ్డి, ఎఆర్ ఎసిపిలు ప్రతాప్, సురేంద్రలు, ఆర్ఐలు దామోదర్, వామనమూర్తి, సంపత్, మల్లేశం, శ్రీనివాస్‌లు తదితరులున్నారు.